



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 20 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 26 సెప్టెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## కాంగ్రెస్ పొరపాటున అధికారంలోకి వచ్చినా..: హర్యానాకు మోడీ హెచ్చరిక



ఛండీగఢ్: హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ పార్టీ గెలిస్తే.. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతుందని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తారని హెచ్చరించారు ప్రధాని నరేంద్ర మోడీ. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హర్యానాలో బీజేపీ తరపున ప్రచార సభల్లో పాల్గొన్నారు ప్రధాని మోడీ. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించారు. హర్యానా రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతోందని ప్రధాని మోడీ చెప్పారు. కాంగ్రెస్ ఆశలు సన్నగల్లుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉన్నా.. బంధుప్రీతి స్పష్టంగా కనిపిస్తోందని మిగతా 2లో..

## జమ్మూకాశ్మీర్‌లో ముగిసిన రెండో దశ పోలింగ్



**జమ్మూకాశ్మీర్ :** జమ్మూకాశ్మీర్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. రెండో దశలో ఆరు జిల్లాల పరిధిలోని 26 అసెంబ్లీ స్థానాలకు ఓటింగ్ జరిగింది. 25 లక్షలమందికిపైగా ఓటర్లు ఓటు వేశారు. శ్రీనగర్ జిల్లాలోని ఎనిమిది స్థానాలకు ఓటింగ్ జరిగింది. రియాసిలో ఆరు, బుద్గామ్‌లో ఐదు, రియాసి, పూంచ్ జిల్లాల్లో మూడు చొప్పున, గందర్‌బల్‌లో రెండు స్థానాలకు ఓటింగ్ జరిగింది. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు జమ్మూకాశ్మీర్‌లో 54 శాతం మిగతా 2లో..

## దీపావళి నుండి 3 ఉచిత
# సిలిండర్లు



**ఈకేవైసీ చేయించుకోవడం తప్పనిసరి**
**రాష్ట్రంలో విపత్తు వల్ల కొంచెం ఆలస్యం**
**ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**
ఎన్నికల సమయంలో అప్పటి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అనేక హామీలను ప్రకటించారు. అందులో ప్రధానమైనవి సూపర్ సిక్స్. వీటిల్లో ఒకటి ఏమిటంటే.. మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తారు. అధికారంలోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ఈ పథకాన్ని అమలు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలంటూ మిగతా 2లో..



## ఏపీలో మరో యోగి
# హిందూత్వ పండేనా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
యూపీలో ఒక యోగి ఉన్నారు. ఆయన పేరు అనూహ్యంగా 2017లో యూపీ సీఎం గా ప్రతిపాదిస్తే అంతా ఆశ్చర్యంగా చూశారు. ఆయన ఎవరు అని వాకబు చేసే వారు ఉన్నారు. ఆయన అప్పటికి బీజేపీ ఎంపీగా పలు మార్లు గెలిచి ఉన్నారు. ఫక్తు హిందుత్వ వాది అయిన యోగిని పంపిస్తే కమల వికాసం అతి పెద్ద రాష్ట్రంలో సజావుగా సాగుతుందని భావించిన బీజేపీ తన ప్లాన్ ని అలా అమలు చేసింది. దాంతో యోగి మిగతా 2లో..

## తప్పుకు నారా లోకేశ్
# క్షమాపణలు!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
తన కాన్వాయ్ వల్ల జరిగిన అసౌకర్యానికి చింతిస్తూ ఒక వాహనదారుడికి ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ క్షమాపణలు చెప్పారు. ఆయన ప్రస్తుతం విశాఖపట్నంలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో నారా లోకేశ్ కాన్వాయ్ లోని ఒక కారు ఢీకొనడంతో కళ్యాణ్ భరద్వాజ్ అనే వ్యక్తి కారు డ్యామేజ్ అయ్యింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ స్వయంగా మిగతా 2లో..

## జగన్‌కి బ్యాడ్
# పీరియడ్ ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
తన వారు ఎవరో పరవారు ఎవరో కూడా తెలియనంత తేడాలో జగన్ ఉన్నారు. వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ జాతకాలను నమ్ముతారో లేదో తెలియదు కానీ ఆయన వర్తమాన రాజకీయం చూస్తే బ్యాడ్ పీరియడ్ నడుస్తోంది అనే అంటున్నారు. వైసీపీని ఆరు నెలల క్రితం వరకూ ఆహా ఓహో అన్న వారు జగన్‌ని మిగతా 2లో..

## వైసీపీ నాయకుల వింత సమాధానాలు విని
# విసిగిపోయాం
## ఏపీ పోలీసు యంత్రాంగం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి కేసులో వైసీపీ నాయకులు విచారణకు ఏమాత్రం సహకరించడం లేదని, వారు చెప్పే సమాధానాలు విని విసిగిపోతున్నామని, ఆ కేసు దర్యాప్తు చేస్తున్న విచారణ అధికారి శ్రీనివాసరావు మీడియాకు చెప్పారు. ఈ కేసులో విచారణలో భాగంగా బుధవారం వైసీపీ ఎమ్మెల్సీ, న్యాయవాదిని మంగళగిరి పోలీసు అధికారులు విచారణ చేశారు. జగన్ కు దేవుడిపై నమ్మకం లేకపోవచ్చు, కానీ మాకుంది, కేశవ్ వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, న్యాయవాది బగ్గు గవాస్కర్ ను మంగళగిరి పోలీసులు వేర్వేరుగా విచారణ చేశారు. ఈ సందర్భంగా మేము అడిగిన ప్రశ్నలకి వైసీపీ నాయకులు సరైన సమాధానం చెప్పడం లేదని పోలీసు అధికారులు అంటున్నారు. ఉదయం మిగతా 2లో..

## ఏపీలో మందుబాబులకు సరికొత్త కష్టం!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీలో వచ్చే నెల నుంచి నూతన మద్యం పాలసీ రానున్న సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో ఊరూ, పేరు లేని బ్రాండ్లు తెచ్చి పెట్టారని మందుబాబులు గగ్గోలు పెట్టిన వేళ, కూటమి ప్రభుత్వం పూర్తిగా పాత తరహా మద్యం విధానాన్ని తెరపైకి తెచ్చింది. ఇదే సమయంలో బాగా పేరున్న బ్రాండ్లను, పాత బ్రాండ్లను అందుబాటులోకి తేనుందని అంటున్నారు. ఇప్పటికే పలు టాప్ బ్రాండ్ లకు సంబంధించిన మద్యం ఏపీకి చేరిందని కథనాలొస్తున్నాయి. ఈ మిగతా 2లో..

## ప్రభుత్వం మేనిఫెస్టో వాగ్దానాలను
# గాలికి వదిలేసింది

**సూపర్ సిక్స్ కాదు సుపర్ డక్‌ఔట్... కరపత్రాలు ఇంటింటికి అంటించి ప్రజలను మభ్యపెడుతున్నారు**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో "దాలి బజావో" కంచాల మోతతో నిరసన ప్రదర్శన**

**గిడుగు రుద్రరాజు,టీ.కే విశ్వేశ్వర రెడ్డి డిమాండ్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం (తెలుగుదేశం, జనసేన, బిజెపి) అధికారంలోకి వచ్చి 100 రోజులు గడిచిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలతో కూడిన కరపత్రాన్ని విడుదల చేసి ఇంటి ఇంటికి అంటించి సంబరాలు చేయడం,ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఈ కూటమి ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టి ఇచ్చిన వాగ్దానాల ను గాలికి వదిలేసి ప్రజలను మభ్యపెడుతున్నారని మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## కాంగ్రెస్ పొరపాటున అధికారంలోకి వచ్చినా

విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే ప్రభుత్వ వ్యవస్థలో భారీగా అవినీతి జరిగిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ హర్యానాను వారి వారసులకు, మధ్యవర్తులకు అప్పగించిందన్నారు. హర్యానా రాష్ట్రం బీజేపీ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు ప్రధాన మోడీ. వ్యవసాయ, పరిశ్రమల రంగాల్లో దేశం అగ్రస్థానంలో ఉందని ప్రధాని చెప్పారు. పారిశ్రామిక వృద్ధితోనే దళితుల సాధికారత ముడిపడి ఉందని అంబేద్కర్ పేర్కొన్నారని ప్రధాని మోడీ గుర్తు చేశారు. హర్యానా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ప్రధాని మోడీ ప్రసంగిస్తున్న సమయంలో ఓ బాలుడు తాను గీసిన మోడీ చిత్రాన్ని చూపుతుండటం ఆయన గమనించారు. తన చిరునామా రాసి, ఆ చిత్రాన్ని భద్రతా సిబ్బందికి అందించాలని బాలుడిని ప్రధాని కోరారు. తాను ఆ బాలుడికి లేఖ రాస్తానని చెప్పారు. సోనిపట్, రోహ్‌తక్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని 18 అసెంబ్లీ నియోజకవర్గాలు, పానిపట్ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలను ప్రధాని మోడీ తన ఎన్నికల ప్రచారంలో కవర్ చేశారు.

## జమ్మూకాశ్మీర్‌లో ముగిసిన రెండో దశ పోలింగ్

ఓటింగ్ నమోదైంది. అత్యధికంగా రియాసి జిల్లాలో 71.81 శాతం ఓటింగ్ నమోదు కాగా, శ్రీనగర్ జిల్లాలో అత్యల్పంగా 27.31 శాతం ఓటింగ్ రికార్డయ్యింది. అంతకుముందు మధ్యాహ్నం 3 గంటల వరకు 46.12 శాతం ఓటింగ్ జరిగింది. అదే సమయంలో, మధ్యాహ్నం 1 గంట వరకు, మొత్తం కేంద్ర పాలిత ప్రాంతంలో 36.93 శాతం ఓటింగ్ జరిగింది. అంతకుముందు ఉదయం 11 గంటల వరకు 24.10 శాతం ఓటింగ్ జరిగింది. రెండో దశలో 25.78 లక్షల మంది ఓటర్లు 239 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయిస్తారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. 'ఓటు వేయడానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. మొత్తం లోయ, జమ్మూలో ఓటింగ్ ఉత్సాహంగా జరగడం మాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. 2024 ఇంతకు ముందు సెప్టెంబర్ 18న జరిగిన తొలి దశలో 61.38 శాతం ఓటింగ్ శాతం నమోదైన విషయం తెలిసిందే.

## దీపావళి నుండి 3 ఉచిత

అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఇటీవలే చంద్రబాబు దీపావళి నుంచి ఈ పథకాన్ని అమలు చేయబోతున్నట్లు స్వయంగా ప్రకటించారు.

దీపావళి నుంచి వర్తిస్తుంది.

దీంతో అధికారులు కసరత్తులు ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా 1.30 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నట్లు నివేదించారు. త్వరలోనే విధివిధానాలను, మార్గదర్శకాలను ప్రకటించబోతున్నారు. రాష్ట్రంలో చాలామంది మహిళలు తమపేర్ల మీద ఉన్న గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఈకేవైసీ చేయించుకోలేదని అధికారులు గుర్తించారు. వెంటనే వీరంతా ఈకేవైసీ చేయించుకోవాలని, లేదంటే పథకానికి అనర్హులవుతారని చెప్పారు. ఈ కేవైసీ చేయించుకున్నవారికే దీపావళి నుంచి మూడు సిలిండర్ల పథకం వర్తిస్తుంది.

ఈకేవైసీ చేయించుకోవడం తప్పనిసరి

ప్రతి వినియోగదారులు తాను ఎక్కడినుంచైతే గ్యాస్ ను పొందుతున్నాడో సంబంధిత డీలర్ దగ్గరకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలి. ఆధార్ నెంబరు ఇచ్చి వేలిముద్ర వేస్తే సరిపోతుంది. వెంటనే అప్ డేట్ అవుతుంది. ఒకవేళ ఈకేవైసీ చేయించుకోవడంలో తాత్సారం చేస్తే కనెక్షన్ రద్దవుతుందని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు చెబుతున్నారు. ఇంటికి ఒక పథకాన్నే వర్తింపచేస్తారు. మూడు ఉచిత సిలిండర్ల పథకం ఏపీకి పొరుగునే ఉన్న కర్ణాటక, తెలంగాణలో కూడా అమలవుతున్నాయి. ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పథకం అమలవుతున్న తీరుతెన్నులపై అధికారులు అధ్యయనం చేశారు. దీనికి అనుగుణంగా విధివిధానాలు రూపొందించబోతున్నారు. త్వరలోనే మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఈలోగా వినియోగదారులు ఈకేవైసీ చేయించుకోవడం తప్పనిసరి. ఆడబిడ్డ నిధి, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకాలను కూడా త్వరలోనే ప్రారంభించబోతున్నారు.

బురదలో దిగాను – చంద్రబాబు..!!

వరద సమయంలో అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లామని సీఎం చంద్రబాబు చెప్పారు. వరద బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని ముఖ్యమంత్రి విడుదల చేసారు. గత ప్రభుత్వం గండ్లు పట్టించుకోకపోవటం..అక్రమ నిర్మాణాలతో బుడమేరు ఊహించని స్థాయిలో ముంచెత్తిందని పేర్కొన్నారు. వరద సమయంలో అందరం ఒక్కటిగా పని చేసామని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో అకాల వర్షాలు..వరదల కారణంగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వ సాయం విడుదల చేసింది. డీబీటీ విధానంలో బాధితుల బ్యాంకు ఖాతాల్లోకి నిధులు జమ చేసారు. దాదాపు నాలుగు లక్షల మందికి రూ 602 కోట్ల మేర సాయంను ముఖ్యమంత్రి విడుదల చేసారు. విజయవాడలో భారీ వర్షంతో పాటుగా ఒక్కసారిగా బుడమేరు పొంగటంతో వరదలు వచ్చాయని చెప్పారు. గత ప్రభుత్వం గండ్ల విషయంలో నిర్లక్ష్యంతో పాటుగా అక్రమ నిర్మాణాలు వరదలకు కారణంగా చంద్రబాబు చెప్పుకొచ్చారు. తాను వరదల సమయంలో స్వయంగా బురదలోకి దిగానన్నారు. తనతో పాటుగా అధికార యంత్రాంగం మొత్తం 11 రోజులు నిర్విరామంగా పని చేయటంతో విపత్తు నుంచి తక్కువ సమయంలోనే బయట పడగలిగామని చంద్రబాబు చెప్పారు. విరాళాల కోసం రాష్ట్ర ప్రజలంతా బ్రహ్మాండంగా స్పందించారని అభినందించారు. వరద బాధితులకు సాయం చేద్దామని పిలుపునిస్తే అంతా ముందుకొచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. సీఎం సహాయనిధికి రూ. 400 కోట్లు రావడం ఒక చరిత్రగా పేర్కొన్నారు. సంచలనంగా మారిన హర్ష సాయి ఆడియో.. యూట్యూబర్ ను రెచ్చగొడుతున్న స్నేహితురాలు ఎ %ాఅవఱఅఎఱు ఎవశ్రీబస్త్రబ% వరద బాధితులకు అన్నిరకాల సాయం అందించే ప్రయత్నం చేశామన్నారు. తాను ఇప్పటి వరకు ఇలాంటి విపత్తు చూడలేదన్నారు. బుడమేరులో ఎన్నడూ చూడని వరదను ఎదుర్కోవాల్సి వచ్చిందని చెప్పారు. బుడమేరు కబ్జాకు గురైందని పేర్కొన్నారు.

**తిరుమలలో జగన్ కు అగ్నిపరీక్ష :** వైసీపీ అధినేత జగన్ తిరుమల పర్యటన ఖరారు అయ్యింది. తిరుమల శ్రీవారి లడ్డులు తయారు చేయడానికి జంతువుల కొవ్వుతో కలిపిన కల్తీ నెయ్యి ఉపయోగించాలని వివాదం చెలరేగిన సమయంలో జగన్ తిరుమల వెళు_న్నారు. తన పైన పడిన నిందలకు సరైన సమాధానం చెప్పాలని వైసీపీ అధినేత జగన్ పక్కా ప్లాన్ చేస్తున్నారని, అందుకే తిరుమల వెలుతున్నారని సమాచారం. అయితే జగన్ తిరుమల పర్యటన వెలుతున్న సందర్బంగా వైసీపీ అధినేతను ఇరుకన పెట్టడానికి టీటీడీ, జనసేన, బీజేపీ నాయకులు కూడా పక్కాప్లాన్ తో ఉన్నారని తెలిసింది. గతంలో సీఎం హోదాలో తిరుమలకు వెళ్లిన జగన్ అప్పట్లో డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదని, జగన్ తిరుమల సంప్రదాయాలను పక్కన పెట్టారని, తిరుమల సాంప్రదాయాలను అవమానించారని రెండు రోజుల క్రితం సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించిన విషయం తెలిసిందే. తిరుమలలో బ్రహ్మోత్సవాలు జరిగిన సమయంలో శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జగన్ అప్పట్లో డిక్లరేషన్ ఇవ్వలేద ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఐదు సంవత్సరాలు సీఎంగా ఉన్న జగన్ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని ఏరోజు గౌరవించలేదని, కుటుంబ సమేతంగా వెళ్లి ఏరోజు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించ లేదని చాలా కాలం నుండి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇలాంటి సమయంలో తిరుమలలో అన్యమతస్థులు డిక్లరేషన్ ఇవ్వాలని ఓ సాంప్రదాయం ఉందని, శ్రీ వెంకటేశ్వర స్వామిపైన అంత భక్తి, గౌరవం ఉంటే సీఎం హోదాలో తిరుమలకు వెళ్లిన జగన్ ఎందుకు డిక్లరేషన్ ఇవ్వలేదని ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు వైసీపీ అధినేతను సూటిగా ప్రశ్నించారు. తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వకుండానే శ్రీవారిని దర్శించుకున్న జగన్, వైసీపీ నాయకులు కానీ ఇప్పటివరకు సీఎం చంద్రబాబు నాయుడు అడిగిన ప్రశ్నలకి ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. సీఎం హోదాలో తిరుమలకు వెళ్లిన జగన్ కు డిక్లరేషన్ ఇవ్వాలని అప్పటి టీటీడీ చైర్మన్లు, టీటీడీ ఈవోలు కాని అడగలేదని తెలిసింది. అన్యమతస్తులు తిరుమలకు వెళితే వాళ్ళ దగ్గర కచ్చితంగా డిక్లరేషన్ తీసుకునే టీటీడీ అధికారులు ఆరోజు జగన్ దగ్గర ఎందుకు డిక్లరేషన్ తీసుకోలేదని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు తిరుమల వెళ్తున్న మాజీ సీఎం జగన్ కు ఎలాంటి హోదా లేదు కనీసం ఆయన ప్రతిపక్ష నాయకుడి హోదా కూడా లేదని ఎన్డీఏ పార్టీల నాయకులు అంటున్నారు. తిరుమల లడ్డూ వివాదం, అందుకే పిన్ టూ పిన్ ఆలోచించిన చంద్రబాబు వైసీపీ ఎమ్మెల్యేగా తిరుమల వెళ్తున్న జగన్ డిక్లరేషన్ ఇచ్చి తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారా, మాజీ సీఎంగా శ్రీవారిని దర్శించుకుంటారా అనే విషయమ్లో ఇప్పుడు తీవ్ర చర్చకు దారి తీసింది.

## హిందూత్వ పండేనా ?

ఆదిత్యనాథ్ సీఎం అయ్యారు. ఆయనే తిరిగి 2022లో బీజేపీని గెలిపించారు. అలా వరసగా రెండు సార్లు యూపీలో పార్టీని గెలిపించి అప్పటికి మూడున్నర దశాబ్దాల క్రితం జరిగిన మ్యాజిక్ ని రిపీట్ చేశారు. ఈ రోజు యోగి ప్రభ ఎలా ఉంది అంటే రేపటి దేశానికి ఆయన కాబోయే ప్రధానిగా ఫోకస్ అవుతున్నారు అయితే యోగి వీర హిందూత్వకు 2024 లోక్ సభ ఎన్నికల్లో పెద్దగా సీట్లు రాలేదు. బీజేపీకి యూపీలో వచ్చిన ఓట్ల విషయంలో తేడా లేదు కానీ ఎస్పీ కాంగ్రెస్ కాంబో మాత్రం బీజేపీని దెబ్బ కొట్టింది. అయితే బీజేపీ తన వంతు రిపేర్లు చేసుకుంటోంది. అయినా యూపీకి యోగీ కంటే వేరే బలమైన నేత లేరని ఈ రోజుకీ ఆ పార్టీ భావిస్తోంది. ఇక సౌతిండియాలో చూస్తే మరో యోగి బీజేపీకి మిత్రుడుగా దొరికారా అన్న చర్చ సాగుతోంది. ఉత్తరాదిన ఉన్నంతగా హిందూత్వ వేడి వాడి సౌత్ లో ఉండదు. కానీ ఇపుడు ఆ దిశగా కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ప్రపంచ దేవుడు అయిన శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో ఎనలేని అపచారం జరిగింది అని భావిస్తూ జనసేన అధినేత ఏపీ ప్రభుత్వం లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. అంతే కాదు ఆయన దేవాలయాలకు వెళ్ళి ప్రక్షాళన కార్యక్రమాలలో పాలు పంచుకుంటున్నారు. సనాతన ధర్మం గురించి బీజేపీ వారి కంటే పెద్ద గొంతుకతో మాట్లాడుతున్నారు. కాషాయ వస్త్రాలతో దీక్షా దక్షునిగా జనంలోకి వస్తున్నారు. హిందూ మతం మీద జరుగుతున్న దాడులకు హిందువులు అంతా ఏకీకృతం అయి ఉద్యమించాలని పవన్ పిలుపు ఇస్తున్నారు. సనాతన ధర్మపరిరక్షణ విషయంలో తాను చనిపోయినా పరవాలేదు అని కూడా పవన్ అంటున్నారు. పవన్ లో ఇలా వీర హిందూత్వను చూస్తున్న బీజేపీ తమ కంటే పది ఆకులు ఎక్కువ చదివారనే భావిస్తున్నారు. బీజేపీకి సౌత్ లో ఎక్కడ ఈ స్థాయిలో గ్లామర్ కలిగిన నేత లేరు. పవన్ కి ఉన్న చరిష్మా ఆయనకు ఉన్న దూకుడుని హిందూత్వతో మిక్స్ చేస్తే తెలుగు రాష్ట్రాలతో పాటు సౌత్ ఇండియాలోనే రాజకీయ పంట పండించవచ్చు అని కొత్త ఆశలు కలుగుతున్నాయని అంటున్నారు. బీజేపీ ఎప్పటికి అయినా ఏపీలో అధికారం చేపట్టాలని చూస్తోంది. అది తమ ఒక్కరి వల్ల కాదని కూడా ఆ పార్టీకి తెలుసు. పవన్ వంటి మిత్రుడిని తమ పక్కన ఉంచుకున్నది కూడా అందుకే. బీజేపీ జనసేన ఎప్పటికి అయినా ఒక్కటిగా ఉంటాయని కూడా రాజకీయ విశ్లేషణలు ఉన్నాయి. ఏపీలో బలమైన రాజకీయ భూమిక పోషించడానికి బీజేపీ జనసేన కూడా సమయం కోసం ఎదురు చూస్తున్నాయి. ఇపుడు పవన్ హిందూత్వ నినాదం కూడా రేపటి రోజున ఇద్దరు మిత్రులకు పనికి వచ్చేదిగా ఉంటుందని అంటున్నారు. అలా పవన్ రూపంలో దక్షిణాదిన మరో యోగి దొరికారు అని కమలం పార్టీతో పాటు ఆరెస్సెస్ కూడా సంతోషించే సందర్భం ఇదే అని అంటున్నారు. మరో వైపు జనసేనకు పవన్ కి ముఖ్యమంత్రి పీఠం మీద ఆశలు ఉండనే ఉన్నాయి. అయితే అది ఈ రోజుకు సాకారం కాకపోయినా ఫ్యూచర్ కి బాటలు వేసుకునేందుకు కూడా ఆ పార్టీ తనదైన కార్యాచరణను సిద్ధం చేసుకుంటోంది. దాని కోసం ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోవడం లేదు. అధికారంలో ఉన్నా వీధులలోకి వచ్చి విపక్ష పాత్ర పోషించడం ద్వారా పవన్ కొత్త రాజకీయ పోకడలను పోతున్నారు. మరి ఏపీలో కానీ తెలుగు రాష్ట్రాలలో కానీ ఇంకా చెప్పాలీ అంటే సౌత్ లో కానీ హిందూత్వకు ఉన్న మద్దతు ఎంత ఆదరణ ఎంత అనేది కూడా చూడాల్సి ఉంది. దక్షిణాదిన మొదటి నుంచి వైవిధ్యభరితమైన రాజకీయం సాగుతుంది. ఇక్కడ భక్తులు ఉంటారు కానీ సెంటిమెంట్లు మరీ పీక్స్ లో ఉండవు. అలాగే ఎంతటి వారు అయినా తమ పరిధిని ఎరిగి ఆలోచనలు చేస్తారు. అందుకే బీజేపీ దశాబ్దాలుగా చేస్తున్న ప్రయత్నాలు అయితే సౌత్ ఇండియాలో పండడం లేదు. మరి పవన్ కళ్యాణ్ అంటే సౌత్ ఇండియా లెవెల్ లో అందరినీ ఆకర్షించగల నాయకుడు. ఆయనలో మరో యోగిని బీజేపీ చూస్తే కనుక రాజకీయ పరిణామాలు ఎలా మారతాయో వేచి చూడాల్సిందే.

## క్షమాపణలు!

బాధితుడు కళ్యాణ్ భరద్వాజ్ ఎక్స్ లో పోస్టు పెట్టారు. ఈ పోస్టును నారా లోకేశ్ కు ట్యాగ్ చేశారు. "లోకేశ్ గారూ.. నేను మీ పరిపాలనను, టీడీపీని చాలా ఇష్టపడతాను. మీరు అధికారంలోకి వచ్చినందుకు గర్విస్తున్నాను. కానీ, ఈరోజు విశాఖపట్నం హైవే వద్ద తాటిచెట్లపాలెం దగ్గర మీ కాన్వాయ్ వెళ్లేందుకు వీలుగా నా కారును రోడ్డు పక్కన నిలిపాను. అయినప్పటికీ మీ కాన్వాయ్ లోని ఓ వాహనం మా కారును ఢీకొట్టి వేగంగా వెళ్లిపోయింది" అని భరద్వాజ్ ఎక్స్ లో సమస్యను లోకేశ్ దృష్టికి తెచ్చారు. అంతేకాకుండా కారు డ్యామేజీ అయిన చిత్రాలను ఈ పోస్టుకు జత చేశారు. ఈ నేపథ్యంలో కళ్యాణ్ భరద్వాజ్ పోస్టుకు నారా లోకేశ్ రిప్లై ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్టు చేశారు. "మీకు నా హృదయపూర్వక క్షమాపణలు చెబుతున్నాను. నేను నా భద్రతా సిబ్బందికి జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతాను. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా చూసుకోవాలని ఆదేశాలిస్తాను. నా బృందం మిమ్మల్ని కాంటాక్ట్ చేస్తుంది. మీ కారుకు అయ్యే డ్యామేజ్ ఖర్చును నేనే భరిస్తాను" అని లోకేశ్ రిప్లై ఇచ్చారు. లోకేశ్ పోస్టుకు కళ్యాణ్ భరద్వాజ్ తిరిగి రిప్లై ఇచ్చారు. తన కాంటాక్ట్ నంబర్ అంటూ ఒక ఫోన్ నంబర్ ను పేర్కొన్నారు. అలాగే లోకేశ్ స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టీడీపీ శ్రేణులు, ఆ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు కూడా లోకేశ్ పై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## జగన్‌కి బ్యాడ్ పీరియడ్ ?

ఇంద్రుడు చంద్రుడు అన్న వారు కూడా చాలా సైలెంట్‌గా హ్యాండ్ ఇచ్చేస్తున్నారు. తన వారు ఎవరో పరవారు ఎవరో కూడా తెలియనంత తేడాలో జగన్ ఉన్నారు. ఆయన పక్కనే ఉంటున్న వారు కూడా వైసీపీకి గుడ్ బై చెబుతున్నారు. ఇలా వెళ్ళిన వారు అంతా జగన్ మీదనే నిందలు వేస్తున్నారు. మరి వీరికి ఇన్నేళ్ళ పాటు నచ్చిన జగన్ ఇపుడు ఒక్కసారిగా ఎందుకు చెడ్డ అయిపోయారో అర్థం కావడం లేదు అని కూడా అంటున్నారు. జగన్ ఎపుడూ ఒకేలా ఉన్నారని ఆయన మారింది లేదని కూడా పక్కన ఉన్న వారూ సన్నిహితంగా ఉన్న వారూ చెబుతున్న మాట. ఆయన ఆదుకున్న వారు ఓడినా పదవులు ఇచ్చిన వారూ ఎక్కడో ఉన్నా కూడా అందలం ఎక్కించి పెద్దల సభకు పంపించి గౌరవించిన వారు ఇపుడు చాలా ఈజీగా వైసీపీ జెండాను పీకేస్తున్నారు దాంతో జగన్ ఎంపికలు తప్పా అన్న చర్చ కూడా వస్తుంది. సోషల్ ఇంజనీరింగ్ పేరుతో ఇచ్చిన పదవులు అందుకున్న వారూ దెబ్బేస్తున్నారు. అలాగే వీర విధేయులు తండ్రి వైఎస్సార్ కాలం నుంచి తన వెంట ఉన్న వారిని ఆదరించినా వారు కూడా వద్దు పార్టీ అని కష్టకాలంలో తప్పుకుంటున్నారు. మరి ఏ విధంగా జగన్ చేసినది తప్పు అన్న చర్చ కూడా వస్తోంది. సాధారణంగా పదవులు తీసుకున్న వారు పార్టీలో ఉంటారు. పోయిన వారే గేటు దాటుతారు. కానీ వైసీపీలో ముగ్గురు రాజ్యసభ సభ్యులు తమ పదవులు వదిలేసుకుని వెళ్ళిపోయారు. ఇక ఎమ్మెల్సీలూ కొందరు అదే రూట్లో ఉన్నారు. వీరి తీరే ఇలా ఉంటే మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేల సంగతి ఊహించగలమా అన్న చర్చ నడుస్తోంది. ఇదంతా జగన్ చేసుకున్నదేనా లేక రాజకీయమే అలా ఉందా అన్నది కూడా లోతైన చర్చ సాగుతోంది. జగన్ అయినా ఎవరు అయినా పదవులు ఇచ్చినంతవరకే. తీసుకున్న వారికే ఆ విధేయత పార్టీ పట్ల నిబద్ధత ఉండాలి అని అంటున్నారు. ఆ విషయంలో టీడీపీ బెటర్ అని అంటున్నారు. అక్కడా పార్టీ అయిదేళ్ల క్రితం ఘోరగా ఓడింది. కానీ ఎవరూ బయటకు పెద్దగా రాలేదు. దానికి కారణం చంద్రబాబు అనుసరించిన విధానమే అని అంటున్నారు. ఆయన నేతలకు అందుబాటులో ఉంటూ వారిలో కొత్త ఆశలను రేకెత్తిస్తూ ఉందిలే మంచి కాలం అని సర్ది చెబుతూ భరోసా ఇచ్చారు అని అంటున్నారు. వైసీపీలో చూస్తే పోయిన వారు పోనీయ్ అన్న విధానమే ఉంది తప్ప అధినేత పట్టించుకోవడం లేదు అన్న ఫిర్యాదు ఉంది. ఇది ఎంత వరకూ నిజమో తెలియదు కానీ వైసీపీలో ఉన్న వారిలో ఎక్కువ మందికి పార్టీ ఫిలాసఫీ వంటబట్టింది లేదు అని అంటున్నారు. అందుకే వారు ఎమోషనల్ బాండేజ్ ఏదీ లేకపోవడం వల్లనే ఫ్రీగా పార్టీని వీడుతున్నారు అని అంటున్నారు. ఇక మరో విషయం కూడా చర్చకు వస్తోంది. జగన్ మీద నమ్మకం తగ్గింది అని కూడా అంటున్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మళ్లీ గెలుస్తుందా అన్నది కూడా డౌటు పెట్టుకునే ముందు చూపుతో నేతలు పార్టీని వీడుతున్నారు అని అంటున్నారు. ఏది ఏమైనా కాలం గొప్పది. అదే ఎవరిని అయినా మంచిగా చూపిస్తుంది. అది బాలేనపుడు ఇలాగే జరుగుతాయని అంటున్నారు. ఇపుడు వైసీపీకి జగన్ కి బ్యాడ్ పీరియడ్ నడుస్తోంది అని మంచి రోజులు మళ్లీ వస్తాయని ఆ పార్టీలో ఆశావహులు అంటున్న మాట. సో వెయిటింగ్ ఫార్ బెటర్ టైం అని భావించడమే అంటున్నారు.

## లడ్డూ వివాదం...
## జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు!



హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ : ఇప్పుడు దేశవ్యాప్తంగా తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారనే విషయం తీవ్ర చర్చనీయాంశం అవుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ వ్యవహారం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ రాజకీయంగానూ హాట్ టాపిక్ గా మారింది. ఈ సమయంలో తెలంగాణ కాంగ్రెస్ నేత జగారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాజకీయాన్ని ప్రస్థావించారు. అవును ప్రస్తుతం దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన తిరుమల లడ్డూ వ్యవహారంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి స్పందించారు. ఇందులో భాగంగా ఈ లడ్డూ వివాదం వెనుక భారతీయ జనతాపార్టీ కుట్ర ఉందంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారన్ని చూస్తుంటే... ఏపిలో బీజేపీ ఆట మొదలుపెట్టినట్లే అనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకొవాలని.. తిరుమల భక్తులకు భరోసా ఇవ్వాలని జగ్గారెడ్డి కోరారు. తిరుమల లడ్డూ కల్తీ అయ్యిందన్న ఆరోపణల్లో వాస్తవాలు ఏమిటనేది భక్తులకు స్పష్టం కావాల్సిన అవసరం ఉందని.. ఈ విషయంలో అసలేం జరిగిందనేది మాత్రమే చర్చిస్తే భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉంటాయని తెలిపారు. ఈ వ్యవహారంలో జరిగిన అంశాల కంటే రాజకీయ లబ్ధి, మతపరమైన అంశాలపై చర్చ ఎక్కువగా జరుగుతుందని.. ఫలితంగా వాస్తవాలు మరుగున పడిపోతున్నాయని పేర్కొన్న జగ్గారెడ్డి.. వాస్తవాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బయటపెట్టాలని కోరారు. చంద్రబాబుతో కలిసి బీజేపీ ఏమైనా మతపరమైన రాజకీయాలకు తెరతీస్తుందా అనేది తన అనుమానమని పేర్కొన్నారు. ప్రధానంగా దీనిపై విచారణ చేయకుండా చంద్రబాబు దీన్ని రాజకీయ చేయడం.. మత ప్రస్థావన తేవటం.. జగన్ పేరు ప్రస్థావన చేయటంతో వ్యక్తిగతంగా తనకు కొన్ని అనుమానాలున్నాయని.. ఎమోషనల్ గా ప్రజలను రెచ్చగొట్టి రాజకీయం చేయడమే బీజేపీ ఎజెండా అని ఆయన విమర్శించారు. ఇదే సమయంలో ఏపీలో చంద్రబాబును అరెస్ట్ చేసిన సమయంలో పార్టీలకు అతీతంగా అంతా ఖండించామని చెప్పిన జగ్గారెడ్డి.. ఏపీలో భవిష్యత్తులో కాంగ్రెస్ కు అక్కడ ప్రజలు బ్రహ్మరథం పడతారనే నమ్మకం ఉందని తెలిపారు. రాష్ట్ర విభజన చేసిందనే కోపంతోనే గత మూడు ఎన్నికల్లోనూ ఏపీ ప్రజలు కాంగ్రెస్ ను నమ్మలేదని అన్నారు.

## విసిగిపోయాం

11 గంటలకి న్యాయవాది గవాస్కర్ విచారణ హాజరైనారు. సుమారు గంటపాటు న్యాయవాది గవాస్కర్ ను పోలీసులు విచారణ చేశారు. ఆ సందర్భంగా మేము అడిగిన ప్రశ్నలకి న్యాయవాది గవాస్కర్ సరైన సమాధానాలు చెప్పలేదని మంగళగిరి పోలీసు అధికారులు అంటున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు న్యాయవాది గవాస్కర్ పోలీస్ స్టేషన్ నుండి వెళ్లిపోయారని పోలీసు అధికారులు తెలిపారు. చెప్పిన టైం కంటే చాలా ఆలస్యంగా వచ్చిన వైసీపీ ఎమ్మెల్సీ అప్పిరెడ్డికి 14 ప్రశ్నలు అడిగామని, ఆ ప్రశ్నలకి ఆయన పొంతనలేని సమాధానాలు చెప్పారని పోలీసు అధికారులు చెప్పారు. విచారణ సమయంలో మాకు ఇచ్చిన అడ్రస్‌లో వైసీపీ ఎమ్మెల్సీ అప్పిరెడ్డి లేరని, ఆయన వేరే చిరునామాలో ఉంటున్నారని, ఆయనకు సమాచారం ఇవ్వడం కూడా ఇబ్బందిగా మారిందని పోలీసు అధికారులు అంటున్నారు. తిరుమలలో జగన్ కు అగ్నిపరీక్ష, ఆ పని చేస్తారా ? లేదా ?, టెన్షన్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి కేసులో పాల్గొన్న వైసీపీ కార్యకర్తలకి ఆ పార్టీ ఎమ్మెల్సీ అప్పిరెడ్డి డబ్బులు ఇచ్చినట్లు తమ దగ్గర సమాచారం, సాక్షాలు ఉన్నాయని, అందుకు ఆయన్ను బ్యాంక్ అకౌంట్ వివరాలు ఇవ్వమంటే ఆ వివరాలు ఇవ్వడానికి ఆయన నిరాకరించారని పోలీసు అధికారులు తెలి పారు. దర్యాప్తులో భాగంగా మొబైల్ ఫోన్లు ఇవ్వాలని వైసీపీ నాయకుడు అప్పిరెడ్డికి, న్యాయవాది గవాస్కర్ కి తాము సూచించామని, అయితే మొబైల్ ఫోన్లు ఇవ్వడానికి నిరాకరించిన వారు అక్కడి నుండి వెళ్లిపోయారని మంగళగిరి పోలీసు అధికారులు తెలిపారు.

## ఏపీలో మందుబాబులకు సరికొత్త కష్టం!

నేపథ్యంలో ఇంకా టెండర్ల ప్రక్రియ కొనసాగాల్సి ఉంది! అన్నీ సక్రమంగా జరిగి కొత్త ప్రైవేటు మద్యం దుకాణాల్లో కొత్త మద్యం, చంద్రబాబు చెప్పినట్లు నాణ్యమైన మద్యం అందుబాటులోకి రావాలంటే అక్టోబరు 4వ తేదీ వరకూ సమయం పట్టొచ్చని అంటున్నారు. దీంతో... అక్టోబరు 4 ఎప్పుడు వస్తుందా అని మద్యపాన ప్రియులు ఎదురుచూస్తున్నారని అంటున్నారు. ఈ సమయంలో ప్రస్తుతానికి ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాల వల్ల మందుబాబులకు కొత్త కష్టం వచ్చిందని అంటున్నారు. ఇందులో భాగంగా... చాలా మద్యం దుకాణాల్లో "స్టాకు లేదు" అనే బోర్డులు దర్శనమిస్తున్నాయంట. అవును... రాష్ట్రంలో అక్టోబర్ నెల నుంచి కొత్త మద్యం పాలసీలో భాగంగా తక్కువ ధరకే లిక్కర్ అందుబాటులోకి రానున్న వేళ మందుబాబులకు కొత్త చిక్కొచ్చి పడింది. ఇందులో భాగంగా చాలా మద్యం షాపుల ముందు నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయట. ఇప్పటికే డిపోల నుంచి సరుకు సరఫరా నిలిచిపోయిందని.. ఉన్న నిల్వలన్నీ అమ్మాలనే ఆదేశాలు ఉండటంతో అంతా క్లియర్ చేశామని చెబుతున్నారంట. దీంతో... రూ.130, రూ.150 ధరలకు దొరికే బ్రాండ్లు దాదాపు చాలా మద్యం షాపుల్లో అమ్ముడైపోయాయని.. ప్రస్తుతానికి బీరు ప్రస్థావన లేదని.. రూ.220 ఆపైన ధరలున్న మద్యం మాత్రమే అందుబాటులో ఉందని.. అది కూడా క్వార్టర్ బాటిల్స్ కాకుండా హాఫ్ బాటిల్స్, ఫుల్ బాటిల్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెబుతున్నారని అంటున్నారు

## గాలికి వదిలేసింది

గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ తరపున కూటమి ప్రభుత్వానికి తమ కర్తవ్యాన్ని గుర్తు చేసే విధంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తామని చెప్పిన సూపర్ సిక్స్ అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక గోకవరం బస్టాండ్ దగ్గర గల సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదుట "దాలి బజావో" పేరిట నిరసన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ దగ్గర గల సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట దాళి బాజావో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సి.డబ్ల్యూ.సి సభ్యులు గిడుగు రుద్రరాజు, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వరరెడ్డి, నగర అధ్యక్షుడు బాలేపల్లి మురళి హాజరు అయ్యారు. సందర్భంగా గిడుగు, టీకే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ వెంటనే అమలు పరచాలని కంచాల మీద గేరిటలతో కొడుతూ నిద్ర పోతున్న కూటమి ప్రభుత్వాన్ని నిద్రలేపే కార్యక్రమం నిర్వహించారు. ఈనిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు,అనుబంధ విభాగాలైన ఎన్.ఎస్.యు.ఐ,యువజన కాంగ్రెస్, సేవాదళ్, మహిళా కాంగ్రెస్ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## లంకలో అరుణోదయం

శ్రీలంక కొత్త అధ్యక్షుడుగా మార్క్సిస్టు నాయకుడు అనుర కుమార దిస్సనాయకే సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం జరిగిన ఎన్నికల్లో ఈయన నేతృత్వంలోని ఎన్‌పిపి సంకీర్ణానికి సమీప ప్రత్యర్థి సాజిద్ ప్రేమదాసకంటే పన్నెండు లక్షల ఓట్లు అధికంగా వచ్చాయి. లంకలో పేరున్న రాజపక్సేలు, రణసింఘేలు, ప్రేమదాసల మీద జనం విపరీతమైన ఆగ్రహంతో ఉన్నారని అందుకే బయటి ప్రపంచానికి పెద్దగా తెలియని ఈయనకు పట్టంకట్టారని విశ్లేషకులు అంటున్నారు. ఆర్థికసంక్షోభం అంచున ఉన్న దేశాన్ని ప్రస్తుత విధానాలు బాగుచేయలేవని నమ్మిన ప్రజలు, తమ భవిష్యత్తును ఈ యాభైఐదేళ్ళ వామపక్ష నాయకుడి చేతిలో పెట్టారు. పదేళ్ళక్రితం జనతావిముక్తి పెరుమన (జేవీపీ)కు అధ్యక్షుడై, ఆరేళ్ల క్రితం ఆ పార్టీ నేతృత్వంలో నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) కూటమిని ఏర్పాటు చేసి, అప్పటి అధ్యక్ష ఎన్నికల్లో పోటీపడినప్పుడు అనుర కుమార దిస్సనాయకే (ఎకెడి)కు మూడుశాతం ఓట్లు వచ్చాయి. ఇప్పుడు మరో నలభైశాతం ఓట్లు పడటానికి ప్రధాన కారణం ప్రజల ఆర్థిక దుస్థితి, దుర్భరమైపోయిన వారి దైనందిన జీవితాలు. ప్రజల్లో ఉన్న నిరాశానిస్పృహలను ఎకెడి చక్కగా వినియో గించు కున్నారు. ప్రత్యర్థులందరినీ చేతకానివారుగా చీల్చి చండాడి, తాను సచ్ఛీలుడినని చేసిన ప్రచారం జనానికి ఎక్కింది. మిగతావారంతా దోచుకోవడానికి వస్తే, తాను రక్షించడానికి వచ్చానని ఆయన చెప్పుకున్నాడు. కష్టాల్లో ఉన్న జనానికి ఇటువంటి మాటలు సులువుగా ఎక్కుతాయి కనుక, వారికి ఆయన ఓ ఉద్ధారకుడిగా కనిపించాడు. రాజపక్సేలు రగల్చిపోయిన ఆగ్గిని చల్లార్చి, పరిస్థితులను దారికి తెచ్చి, ఇరుగు పొరు గుదేశాల చేయూతతో, ఐఎంఎఫ్ ఆర్థిక సాయంతో దేశాన్ని ఎంతోకొంత గాడినపెట్టాడని మిగతా ప్రపంచమంతా అంటున్న రణిల్ విక్రమసింఘేను కూడా జనం కాదుపొమ్మన్నారు. రాజ పక్సేలకు వ్యతిరేకంగా సాగిన ప్రజాఉద్యమంలో చురుకైన పాత్ర పోషించడం, అధ్యక్ష బరిలోకి దిగబోతున్నానని ముందుగానే ప్రకటించడం ఎకెడికి వివిధ వర్గాలను ఆకట్టుకోవడానికి ఉపకరించింది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# సీతానగరం మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం మరియు చిన్నకొండేపూడి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాధికారి డా.ఎస్ మాధవరావు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు వినియో గించాలని దీనిలో భాగంగా ఎరువులు పురుగు మందులు వినియోగానికి డ్రోన్స్ ఉపయో గించాలని దానివలన పురుగు మందులు మరియు ఎరువులు సమర్థవంతంగా పనిచే యడంతో పాటు ఖర్చులు ఆదా చేయవచ్చని తెలియజేశారు. అదేవిధంగా నానో యూరియా మరియు నానో డి.ఏ.పి వల్ల ఖర్చుతోపాటు నాన్యమైన పోషకాలు మొక్కలకు అందించవచ్చు అని తెలియజేశారు. తూర్పు గోదావరి



జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ ఎన్. వి. నం ్సింహారావు మాట్లాడుతూ వరిలో ఎండాకు తెగులు యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేశారు. కోరుకొండ ఏ.డి.ఏ మల్లికార్జున రావు సామూహిక ఎలుకల నిర్మూల గురించి అవగాహన గురించి, సున్నా వడ్డీ పై పంట రుణాలు, ప్రకృతి వ్యవసాయం గురించి మరియు సి.సి.ఆర్.సి పై కౌలు రైతుకు పంట రుణాలు గురించి తెలియజేసారు. తదుపరి వరి క్షేత్ర పరిశీలన చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.సి ఎ.డి.ఎ జై రామలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి కే.సూర్య రమేష్, ఏ.ఈ.ఓ. పి.వి.శ్రీనివాస్, వి.ఏ.ఏ లు చేతన్, ప్రియ, శివ, భరద్వాజ్, ఫిషరీస్ సహాయకులు చక్రధర్ మరియు రైతులు పాల్గొన్నారు.



## జనసేనజనవాణి కార్యక్రమంలో వరుపులతమ్మయ్యబాబు

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజల కష్టాలను తెలిసికొని పరిష్కరించేందుకు చేపట్టిన జనసేన జనవాణి కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నందు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి సమస్యలను తెలుసుకొని జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు వారి దగ్గర నుండి అర్జీలు పోలవరం శాసన సభ్యులు బాలరాజు,పత్తిపాడు నియోజవర్గం జనసేన ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు స్వీకరించారు.ఈ సందర్భంగా వినతుల రూపంలో తీసుకువస్తున్న సమస్యలపై స్పందించి తీసుకున్న అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి పెంటకోట మోహన్ పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో బి. జ్యోతి

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్.** ఏలేశ్వరం మండలం,లింగంపర్తి, భద్రవరం గ్రామాల నందు మండల వ్యవసాయ మరియు అనుబంధ రంగాల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి, జ్యోతి మాట్లాడుతూ సాగు ఖర్చు తగ్గించుకునే మార్గాలను గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ముఖ్యంగా డ్రోన్ స్ప్రేయింగ్ టెక్నాలజీ గూర్చి రైతులకు వివ రించడం జరిగింది.డెమో కోసం డ్రోన్ ను అందుబాటులో ఉంచి రైతులకు చూపించడం జరిగింది. డ్రోన్ తో పంటపై పిచికారీ వలన ప్రయోజనాలు రైతు కూలీల కొరతను తగ్గిం చడం, సమయం ఆదా చేయడం. ఎకరం 6 నుండి 8 నిమిషాలలో పిచికారీ పూర్తి చేయ వచ్చు. సాధారణంగా స్ప్రేయర్ ద్వారా



పిచికారీ చేసే మందుకన్నా డ్రోన్ ద్వారా పిచికారీ చేయడం వల్ల తక్కువ మందు పంట మొత్తానికి సరిపోవడం వల్ల ఖర్చు తగ్గుతుంది. మొక్కమొత్తానికి ఆకు నుండి మొదలు కాండం వరకు మందు పిచికారీ అవుతుంది. మైక్రో నాజిల్స్ టెక్నాలజీతో తక్కువ నీటితో పిచికారీ చేయవచ్చు. పంట పూత సమయంలో కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొన్ని జాగ్రత్తలు పాటించి పిచికారి చేసుకోవచ్చు.అన్ని రంగాల అధికారులు ప్రస్తుతం అమలులో ఉన్న పథకాల గూర్చి రైతులకు వివరించడం జరి గింది. సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్ర మం కూడా నిర్వహించడం జరిగింది. తయారు చేసిన విషపు ఎర పొట్లాలను రైతులకు పంపిణీ చేయటం జరి గింది. ఈ కార్యక్రమానికి లింగంపర్తి గ్రామ మాజీ జడ్పిటిసి సభ్యులు శ్రీ జ్యోతుల వీరాస్వామి (పెద్దబాబు), టిడిపి మండల ప్రెసిడెంట్ తూము బూరయ్య, తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్, మాజీ వైస్ ప్రెసిడెంట్ ఎస్, వి ,వి, సుబ్బరాజు, ఎస్సీ సెల్ సెక్రటరీ నూకతాటి ఈశ్వరరావు, వడ్డి నాగదుర్గ, భద్రవరం గ్రామ సర్పంచ్ శ్రీ కూన పురెడ్డి సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు కొప్పుల బాబ్జీ, టిడిపి నాయకులు జిగ టాపు సూరిబాబు, ఉద్యానవన అధికారి డి.శ్రీవల్లి, వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ జి.వివి సత్యనారాయణ, సెరికల్చర్ డి,వి రమణ, గ్రామ పెద్దలు, వ్యవసాయ, ఉద్యానవన సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అధిక మొత్తంలో గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# ఎలుకలను సామూహికంగానే చంపండి

## వరిలో ఎలుకలపై అప్రమత్తంగా ఉండాలి
## శంఖవరం మండల వ్యవసాయ అధికారి గాంధీ





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామాల్లోని రైతులు అందరూ తమ పొలాల్లో ఒకే రోజున ఒకే సమయంలో ఎలుకలను సామూహికంగా నివారించ డానికి కృషి చేస్తేనే శ్రేయస్కరమని శంఖవరం మండల వ్యవసాయశాఖ అధికారి పడాల గాంధీ పిలుపును ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని అచ్చంపేట, గౌరంపేట గ్రామాల్లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో సామూహిక ఎలుకల నివారణపై రైతులకు బుధవారం శిక్షణ ఇచ్చారు. వ్యవసాయశాఖ, దాని అనుబంధ శాఖల అధికార్లు వ్యవసాయ సాగు పద్ధతులు, వివిధ పథకాలు, రాయితీల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం వరి సాగు చిరు పొట్ట దశలో ఉన్నందున ఎలుకలను నివారించ డానికి రైతులు అందరూ తప్పనిసరిగా శ్రద్ధ వహించాలని గాంధీ సూచించారు. రైతులతో వరి, పత్తి, అరటి పంటలను పరిశీలించి చీడ పీడల నివారణ గూర్చి ఆయన అవగాహన కల్పించారు. అలాగే పశువులను ఆశించే వ్యాధుల నివారణ గురించి కత్తిపూడి పశువైద్యశాల పశు వైద్యురాలు లావణ్య రైతులకు పలు సూచనలు ఇచ్చారు.

**ఎలుకల వల్ల వరిలో 7, 8 రెట్ల నష్టం ...**

ఎలుకల వల్ల వరితో పాటు వివిధ పంటలకు కలిగే నష్టాన్ని ఆయన వివరించారు.వరిలో విత్తనం వేసిన దగ్గర నుండి కోత కోసే వరకు రైతుకు శత్రువు ఎలుకని వివరిస్తూ, ఎలుకలు తమ సంతతిని ఏ విధంగా పెంచు కుంటాయో, ఎలుకల జీవిత చరిత్ర, సమగ్ర యాజమాన్య పద్ధతులు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఒక జత ఎలుకల నుండి సంవత్సరంలో 1200 నుంచి 2,200 ఎలుకల సంతతిని పెంచు కుంటాయని, దీనిని రైతులు గమనించి సామూహికంగా ఎలుకలు నివారించ కపోతే దిగుబడిపై అధిక ప్రభావం చూపు తుందంటూ ఎలుకల వలన కలుగు నష్టాన్ని గురించి తెలిపారు. ఎలుకలు తమ ఆహారం స్వీకరణ కోసమే గాకుండా నోట్లోని పళ్ళను అరగదీసు కోడానికి ఎప్పుడూ ఏవో వస్తువులనో, పంట మొక్కలనో కొరుకుతూ ఉంటాయని చెప్పారు. ఎలుకల నోట్లోని పై వరుస పళ్ళ ప్రతీ రోజు కూడా 0.4 మిల్లీ మీటర్లు పెరుగుతూ ఉంటాయని, ఈ విధంగా పెరుగుతూ ఉంటే అవి దాని కపాలంలో గుచ్చుకుని తనకు తానుగా ఎలుక చని పోతుందని, దీని నుండి రక్షించు కోవడానికి ప్రతి రోజూ కూడా ఏదో ఒక వస్తువును పాడు చేస్తూ వాటి పళ్ళను అరగదీసు కుంటూ ఉంటుందని, దీనివలన సంవత్సరం పొడవును కూడా ఎలుకలు ఏదో ఒక దానిని కొరుకుతూ పళ్ళను అరగదీసు కుంటాయని రైతులకు వివరించారు.

అదేవిధంగా ఎలుకలు వరి పొలంలో అవి తన కోసం తీసుకునే ఆహారం కన్నా 7, 8 రెట్లు ఎక్కువగా వరి ధాన్యాన్ని పాడు చేస్తాయని, దీని వలన దిగుబడిపై అధిక ప్రభావం చూపుతుందని వెల్లడించారు. వరి పొలాల్లో ఎలుకల ఉధృతి వల్ల ప్రతీ పంటకూ ప్రతీ ఎకరాకూ సాధారణంగా 5 నుంచి 8 బస్తాల ధాన్యం నష్టం వస్తుందని ఆయన వివరించారు.

**సామూహిక ఎలుకల నివారణ ఇలా ...**

ఎలుకల వల్ల వరి పంటలో నష్టం సంభవించి పంట దిగుబడులు తగ్గే అవకాశం ఎక్కువగా ఉన్నందున వరి సాగు రైతులు తమ పొలం గట్లను శుభ్రంగా ఉంచాలని, ఎలుకల నివారణకు ఎర మందును రైతులు అందరూ సామూహికంగా వాడుకోవాలని గాంధీ సూచించారు. ఎలుకల వల్ల వివిధ పంటల సాగులో నష్టాన్ని నివారించ డానికి ఎర మందులను విధిగా ఉపయోగించాలని ఆయన వివరించారు. పొలం గట్లను శుభ్రంగా ఉంచుకోవాలని, రైతులు తమ పొలాల్లో సామూహికంగా ఎర మందు పెట్టడం ద్వారా ఎలుకలను నివారించ వచ్చని ఆయన వివరించారు. ఎలుకల బొరియలను ఆయన గుర్తించారు. రైతులు తమ పొలాల్లో ఎర మందును పెట్టాలను కున్న ముందు రోజు పొలం గట్ల వెంబడి తిరిగి బొరియలను గుర్తించి, వాటిని మట్టితో మూసివేసి ఆ రెండవ రోజున వెళ్ళి ఏ బొరియ ఐతే తెరచి ఉంటుందో అక్కడ ఎర మందును ఉంచాలని సూచించారు. ఈ బొరియలను గుర్తించి వాటిని నాశనం చేయాలని చెప్పారు.

సామూహిక ఎలుకల నివారణకు వరి నూకలతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్నటువంటి బ్రోమాడియోలిన్ ఎలుకుల మందును ఏ విధంగా కలపాలో రైతులకు వివరించారు. ఒక హెక్టారుకు 480 గ్రాములు వరి నూకల్లో 10 గ్రాములు వంట నూనె బాగా కలుపుకొని, దానిలో 10 గ్రాములు బ్రోమాడియోలిన్ ఎలుకల నివారణ మందును బాగా పట్టించ వలెను. వీటిని 10 గ్రాముల చొప్పున పొట్లాలుగా కట్టుకుని ముందుగా గుర్తించిన ఎలకల బొరియల దగ్గర పెట్టుకోవాలని, ఈ విధంగా ఒక ఎకరాకు 20 చొప్పున ఈ ఎర పొట్లాలను ఉంచాలని ఆయన సూచించారు. వీటిని తిన్న ఎలుకలు రెండు మూడు రోజులకు మరణిస్తాయని రైతులకు గాంధీ వివరించారు. ప్రభుత్వం సరఫరా చేసిన ఈ ఎలుకల నివారణా బ్రోమోడయోలిన్ ఎర మందు పొట్లాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు.

మిగతా గ్రామాల్లోనూ మరలా తిరిగి ఈ ఎలుకల నివారణా మందును పంపిణీ చేస్తామని శంఖవరం మండల వ్యవసాయశాఖ అధికారి పడాల గాంధీ రైతులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల సహాయకులు క్రాంతి, సువర్ణరాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అప్పన్న, రామారావు, కుమారి, ప్రసాద్, రమేష్, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సన్నిధిలో రంపచోడవరం ఎమ్మెల్యే దంపతులు

## - ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు





**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** భద్రాద్రి శ్రీసీతా రామచంద్రస్వామి వారి ఆలయాన్ని బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి , విజయ్ భాస్కర్ దంపతులు దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులకు దేవస్థానం అర్చకులు , సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి , విజయ్ భాస్కర్ దంపతులు శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపాలయం లక్ష్మీ తాయారు అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే దంపతులకు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆలయం యొక్క విశిష్టతను తెలియజేశారు. వారి వెంట టిడిపి మండల అధ్యక్షులు పుట్టి రమేష్ , జనసేన మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ , టిడిపి నాయకులు మాచినేని రాజేష్ , చేకూరి వెంకటరమేష్ (కొండ) , తెలుగు యువత నాయకులు వల్లభనేని చందు , బొర్రా నరేష్ , విజ్జిగిరి రవితేజ , కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.


## ఏకాత్మత మానవతావాది దీన్ దయాళ్ ఉపాధ్యాయ 69వ జయంతి



**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం ఏలేశ్వరం టౌన్ బిజెపి మండల అధ్యక్షుడు రెడ్డి లోవరాజు ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపకులలో ఒకరైన అంత్యోదయ సిద్ధాంత కర్త, ఏకాత్మత మానవతా వాది పండిట్ దీన్ దయాల్ మహెూపాధ్యాయ 69వ జయంతిని 11వ వార్డులో ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టిం వెంకటరమణ ఏలేశ్వరం టౌన్ జనరల్ సెక్రటరీ రాతి క్రింది వెంకట కృష్ణారావు, యువ మోర్చా సభ్యులు మజ్జి జగదీష్, గునిశెట్టి శ్రీను, మురళి, కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ మహాపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తరప్రదేశ్లో జన్మించారు 1952లో భారతీయ జనసంఘ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొనసాగారు. అని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు పేద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో ది 27-09-2024 అనగా, శుక్రవారం. ఉదయం: 09.00 నుండి మధ్యాహ్నం 01: 00 వరకు 33/11 కేవీ మిర్తిపాడు సబ్ స్టేషన్ మరమ్మత్తుల నిమిత్తం, మిర్తిపాడు విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని 11కేవీ ఫీడర్లకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయబడును. కావున తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం మండలం మిర్తుపాడు,ఉండేశ్వరపురం,ములకల్లంక, బొబ్బిల్లంక,కూనవరం గ్రామాలకు, ఈ ఉపకేంద్రం పరిధిలో గల వ్యవసాయ బోర్లకు, ఇండస్ట్రియల్ ఫీడర్ కూడా విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగునని తెలియ చేయుచున్నాము, విద్యుత్ వినియోగదారులు అందరూ ఈ అసౌకర్యానికి గమనించి డిపార్ట్ మెంట్ వారికి సహకరించవలసినదిగా శ్రీ దాట్ల శ్రీధర్ వర్మ, ఎక్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, ఏ.పి. ఈ.పి.డి.సి.ఎల్ రాజమహేంద్రవరం రూరల్ వారు తెలియజేయడమైనది.



విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం/
సెప్టెంబర్/26/2024


www.viswam
voice.com


# పాపం పోవాలంటే అఖండ దీపం నిత్యం వెలగాలి



**హిందూ, ముస్లిం, క్రిస్టియన్ లు మత సామరస్యంతో మెలిగి ఒకరినొకరు గౌరవించుకోవాలి**
**శ్రీ తారవారాహి లోకకళ్యాణార్థం సేవాభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అఖండ జ్యోతి పాదయాత్రలో బచ్చు ఫౌండేషన్ చైర్మన్ అవినాష్ దేవిచంద్ర**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పాపం పోవాలంటే అఖండ జ్యోతి వెలగాలని బచ్చు ఫౌండేషన్ చైర్మన్ అవినాష్ దేవిచంద్ర అన్నారు. ఆర్గనైజర్ మంత్ర మూర్తి రాంబాబు ఆద్వర్యంలో బుధవారం రాజమండ్రి ఆనం కళాకేంద్రం వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి శ్రీ తార వారాహి లోకకళ్యాణార్థం సేవాభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అఖండ జ్యోతి పాదయాత్రను ప్రారంభించారు. తిరుపతి లడ్డు ప్రసాదంలో ఆవు నెయ్యి కల్తీ చేయడం మహా అపచారమని అన్నారు. ఈ మహా అపచారానికి ప్రాయశ్చిత్తంగా భారతదేశ యాత్ర చేయాలనే నిర్ణయించినట్లు తెలిపారు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లోని పిఠాపురం నుంచి తిరుపతి వరకు అఖండ జ్యోతి తో పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతి చేరుకున్న అనంతరం శ్రీవారి పాదాల వద్ద ఈ అఖండ జ్యోతి ఉంచుతామని వివరించారు. పాపం పోవాలంటే అఖండ జ్యోతి నిత్యం వెలగాలని తెలిపారు. మనుషులందరూ మనకెందుకులే అని అనుకోకుండా అఖండ జ్యోతి వెలిగించాలని సూచించారు. మహాపచారం వల్లే విజయవాడలో ఎన్నడూ కనివిని ఎరుగని విధంగా వరదలు ముంచేశాయని అన్నారు. హిందువులు, ముస్లింలు ,క్రిస్టియన్ లు మతసామరస్యంతో కలిసిమెలిసి జీవించి ఏక కులస్తులు వలె ఒకరినొకరు గౌరవించుకోవాలని అన్నారు. అందరూ అఖండ ద్వీపాన్ని సందర్శించాలని సూచించారు. ఈ అఖండ జ్యోతి పాదయాత్ర, రథయాత్ర పిఠాపురం నుంచి పెద్దాపురం మీదుగా రాజమండ్రి చేరిందని తెలిపారు. ఈ అఖండ పాదయాత్రలో అఘోరిని, వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు శ్రీనివాస ఆచార్యులు,ఆదిరెడ్డి సత్యనారాయణ స్వామి, శ్యామ్ స్వామి ఆనం కళా కేంద్రం వద్ద పలువురు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతానగరంలో పాఠశాల స్థాయి
# చెకుముకి పరీక్ష నిర్వహణ



సీతానగరం విశ్వంవాయిస్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా సీతానగరంలో పాఠశాల స్థాయి చెకుముకి పరీక్ష నిర్వహించడం జరిగిందని కన్వీనర్ కె. సతీష్ బాబు తెలిపారు. మండలంలో 7 ప్రభుత్వ, 5 ప్రైవేట్ పాఠశాల లు ఈ పరీక్ష నిర్వహించడం జరిగిందని, మండలం లో 527 మంది విద్యార్థులు ఈ పరీక్ష లో పాల్గొనడం జరిగిందని కె. సతీష్ బాబు తెలిపారు. ప్రతి స్కూల్ నుండి 8,9,10 తరగతి లలో మొదట వచ్చిన ముగ్గురు అక్టోబర్ 1 న జరిగే మండలం స్థాయి పోటీలకు హాజరవుతారని తెలియజేశారు.

# క్షత్రియ బాలసుబ్రమణ్యంసింగ్ ఆధ్వర్యంలో పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి నివాళులు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
జనసేన వ్యవస్థాపకులు పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా స్థానిక కోటగుమ్మం సెంటర్ వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు క్షత్రియ బాలసుబ్ర మణ్యంసింగ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం అతిధులు నక్కెళ్ళ బాబురావు, క్రొవ్విడి సురేష్, ఈపు మురళి మాట్లాడుతూ ఆయన నిరాడంబర జీవితం సకల జనులకు ఆదర్శమని, ఆయన హైందవ సంస్కృతికి ఎంతో పాటు పడాలని కులమతాలకు అతీతంగా అందరూ అంత్యోదయకు చేరుకోవాలని ఆకర్షించారు. దాన్ని మోడీ ప్రభుత్వం అందిపుచ్చుకొని 20 కోట్లమందిని మధ్యతరగతికి రావడం అవకాశం కల్పించిన ఆయనకు అభినందనలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హేరాచంద్ జైన్, కారుమూరు సురేష్, ఆర్ సంజయ్, లలిత్ కుమార్ జైన్ ,రౌతు వాసు,ఆర్ మోహన్, పసిపిరెడ్డి గోవిందు, కేవీపీ లక్ష్మి, నిల్లాప్రసాద్, తులసి, కమలేష్ జైన్, సందీప్ మరాఠా, రాజేశ్వరి, బేగం, కే నాగేశ్వరరావు ,ద్వారకా ప్రసాద్, పెద్ద ఎత్తున కార్యకర్తలు పిల్లాడి రుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిటిడిలో లడ్డూలు కల్తీ జరిగిందంటూ
# విషం చిమ్మడం తగదు

**కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఏంచేశారు**
**సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో విఫలమైన చంద్రబాబు : మాజీ ఎంపీ భరత్ రామ్ విమర్శ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వందలాది సంవత్సరాల చరిత్ర గల తిరుమలే తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందంటూ సిఎం చంద్రబాబు నాయుడు విషం చిమ్మడం తగదని మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ అన్నారు. బుధవారం రాజమండ్రి మార్గాన్ని ఎస్టేట్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేక ప్రజలను తప్పుదారి పట్టించేందుకు తిరుమల లడ్డు విషయంలో ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మనిషిగా ఆలోచించాలని అన్నారు జంతువు పువ్వు కలిసింది అని ఆరోపణలు చేస్తున్నవారికి తను వేసే సూపర్ సిక్స్ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ చేశారు. టీటీడీ ఈవో శ్యామలరావు తిరుపతి లడ్డులో కల్తీ జరిగిందని విజిటబుల్ ఆయిల్ కలిసిందని మొదట ఆరోపణ చేశారని వివరించారు. సెప్టెంబర్ 19వ తేదీన చంద్రబాబు నాయుడు లడ్డులో జంతు కొవ్వు కలిసిందని అన్నారని పేర్కొన్నారు. తిరుపతి లడ్డు గురించి కూటమి నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. లడ్డు ప్రసాదంలో జంతువు కొవ్వు కలిసిందని ఎలా నిర్ధారించారని ప్రశ్నించారు.తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ఎందుకు అబద్ధాలు చెబుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. లడ్డు నాణ్యత పరీక్షలు విషయం టీటీడీ వెబ్సైట్లో పెట్టకుండా పరీక్షలకు సంబంధించి రిపోర్టులు టిడిపి ఆఫీసుకు ఎందుకు వెళ్లాయని ప్రశ్నించారు. లడ్డు నాణ్యతకు సంబంధించి వివరాలు టీటీడీ బయట పెట్టారన్నారు. నాణ్యత విషయంలో రిపోర్టులు బయట పెట్టడానికి రెండు నెలల సమయం ఎందుకు పెట్టిందన్నారు. నేను ఒక హిందువుగా అడుగుతున్నాను. నాణ్యత పై రెండవ ఒపీనియన్ ఎందుకు తీసు కోలేదని ప్రశ్నించారు.రాజకీయాల గురించి చంద్రబాబు 150 కోట్ల మంది హిందువుల మనోభావాలు దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మించిన తిరుపతిలో వేయికాళ్ల మండపాన్ని తొలగించింది చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. టిడిపి హయంలో 279 రూపాయలకే కిలో నెయ్యి కొనేవారని తెలిపారు. లడ్డు విషయంలో షిట్ నివేదికను మేము నమ్మమని అన్నారు. వారు చంద్రబాబు ఎలా చెబితే అలా నివేదిక తయారు చేస్తారని ఆరోపించారు.గడచిన నాలుగో నెలలో 42 వేల కోట్ల రూపాయలు అప్పులు చేశారని అన్నారు. టిటిడి పాలక మండలిలో అన్య మతస్తులు లేరని అన్నారు.



# కడియం నర్సరీ ప్రాంతానికి "చిరుత"

**ఆలమూరు, మండపేట ప్రాతాల వాళ్లు కూడా అప్రమత్తంగా ఉండాలి**

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
రాజమహేంద్రవరం చుట్టుపక్క ప్రాంతాలైన దివాన్ చెరువు అభయారణ్యం ప్రాంతంలో సంచరిస్తున్న చిరుత గత మూడు రోజులుగా జాడ లేకపోవడం తెలిసింది. అయితే మంగళవారం రాత్రి కడియం నర్సరీ ప్రాంతాల్లో చిరుత జాడ కనిపించడం అడవి శాఖ అధికారులు ధ్రువీకరించడంతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళన చెందుతున్నారు.దివానచెరువు ప్రాంతం నుంచి ఈ చిరుత కడియం ప్రాంతానికి వచ్చినట్లు కాలి ముద్రల ద్వారా అధికారులు నిర్ధారించారు. అయితే కడియం- వీరవరం రోడ్ మధ్యలో ఉండే దోషాలమ్మ కాలనీలో ఈ చిరుత జాడలు కనిపించడంతో ఆ కాలనీ వాసులంతా తీవ్ర భయాందోళన చెందారు. అడవి శాఖ అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి చిరుత జాడల ఉన్నట్లు గుర్తించారు.అది అక్కడి నుంచి ఎక్కడికి వెళ్ళింది అనేది అంతుపట్టడం లేదు.కొన్ని నర్సరీలలో సీసీ కెమెరాలు ఉంటాయి. కాని ఇప్పుడు అందరూ భయపడి రైతులు ఎవరు నర్సరీలో ఉండడం లేదు. దీంతో చిరుత ఆ ప్రాంతంలోనే ఉందా అక్కడి నుంచి సమీపమైన ఆలమూరు లేదా మండపేట మండలాల పరిధిలోకి వెళ్ళిందా అనేది పెద్ద చర్చనీయాంశంగా మారింది. గంటకు సుమారు 100 కిలోమీటర్ల వేగంతో పయనించే ఈ చిరుత ఎప్పుడు ఎక్కడికైనా వెళ్లగలగే అవకాశం ఉంటుంది. ఏదేమైనాప్పటికీ ఈ ప్రాంతాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అడవీ శాఖ అధికారులు సూచిస్తున్నారు.ఎవరూ బయటకు రావద్దని, ఇంటి బయట లైట్లు వేసి ఉంచాలని,దగ్గరగా ఉండే మైకులు పలుకుతూ ఉండాలని సూచించారు.

# ప్రపంచ ఊపిరి తిత్తుల దినోత్సవం


**వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు.. వైద్యనిపుణులకు ఘన సత్కారాలు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రపంచ ఊపిరి తిత్తుల దినోత్సవం సందర్భంగా కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక టీటీడీ కళ్యాణమండపం రోడ్ లో ఉన్న గ్రాండ్ విస్తారా హెటల్ నందు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు మండల అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో సన్ స్టార్ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ నక్కా సుధాకర్ హాజరై మాట్లాడుతూ ఈ సంవత్సరం "అందరికీ స్వచ్ఛమైన గాలి మరియు ఆరోగ్యకరమైన ఊపిరితిత్తులు" అనే థీమ్ తో ఊపిరితిత్తుల ఆరోగ్య సంరక్షణకు ధూమపానానికి దూరంగా ఉండటం, వాయు కాలుష్యం పై జాగ్రత్తలు తీసుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటివి పాటించాలనీ, దగ్గు,శ్వాస సంబంధిత వ్యాధుల పట్ల అవగాహన కలిగి మేలైన వైద్య సేవలందించాలని అన్నారు. న్యూరో సర్జన్ డాక్టర్ జమ్ము కోదండ రామ్ మాట్లాడుతూ మెదడు సంబంధిత వ్యాధులను ప్రాధమిక స్థాయిలో గుర్తించగలిగితే చికిత్స అందించడం సులభమని, బ్రెయిన్ స్ట్రోక్ లో తొలి మూడు గంటల సమయంలో ఈ గోల్డెన్ హవర్ లో చికిత్స అందించగల్గితే పక్షవాతం బారిన పడకుండా కాపాడవచ్చని అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ పీఎంపీలు ఎప్పటికప్పుడు వైద్య విజ్ఞానం తెలుకోవడం ఎంతో అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్ స్టార్ హాస్పిటల్ శర్మ, జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం,జిల్లా కోశాధికారి పీ చిన్ని,మండల కార్యదర్శి మట్టా రమేష్,ఏ సురేష్ బాబు,సుంకర శ్రీనివాస్ లతో పాటు సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం వైద్యనిపుణులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

# స్ఫూర్తి కార్యాలయంలో గాలి హేమంత్ కుమార్ జన్మదిన సేవలు

**కేక్ కట్ చేసి,100మంది వృద్ధులు, దివ్యాంగులకు భోజనం వితరణ**



**ధవలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
ధవలేశ్వరం గ్రామంలో స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమ నందు ట్రస్ట్ చైర్మన్ ముత్యాల పోసికుమార్ సత్య దంపతుల ఆధ్వర్యంలో గాలి సుబ్బరాజు ఫౌండేషన్ చైర్మన్ గాలి సుబ్బరాజు తనయుడు జి ఎస్ ఆర్ బిల్డర్ ఎండి గాలి హేమంత్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోసికుమార్ మాట్లాడుతూ సేవకు ప్రతి రూపమైనటువంటి గాలి సుబ్బరాజు పేద ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిని. వారి తనయుడు గాలి హేమంత్ కుమార్ కూడా పేద ప్రజలకు వృద్ధులకు దివ్యాంగులకు సహాయ కార్యక్రమాల్లో ముందు ఉంటారని అలాంటి మంచి వ్యక్తి పుట్టినరోజు వేడుకలు స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ధవలేశ్వరం లో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని. ఇలాంటి మంచి వ్యక్తులను అందరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని తెలిపారు. ఈ సందర్భంగా 100 మంది వృద్ధులకు, వికలాంగుల కు అన్న సమర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు దివ్యాంగులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో శాస్త్రీయ విధానం చేపట్టాలి- మాధవరావు

**సస్యరక్షణపై రైతులకు అవగాహన**



కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ : వ్యవసాయం లాభదాయకంగా ఉండాలంటే శాస్త్రీయ విధానాలు అవలంబించాలని జిల్లా ముఖ్య వ్యవసాయశాఖ అధికారి ఎస్ మాధవరావు అన్నారు. బుధవారం మండలంలో కోటి, మునగాల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం వరి పంటలలో ఎండ తెగులు, దోమపోటు ఎక్కువగా ఉందని వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మాధవరావు వివరించారు. అనంతరం జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా చల్ల వెంకట నరసింహారావు మాట్లాడుతూ ప్రస్తుతం సార్వాలో ఎండ తెగులు,సుడిదోమ ఆశిస్తున్నాయన్నారు. ఉధృతి ఉంటే ప్లాంటోమైసిన్ 1.0గ్రం కాపర్ హైడ్రాక్సైడ్ 2 గ్రాం/. లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలన్నారు. సుడిదోమ నివారణకు ఎసిఫేట్ 1.5గ్ర లేదా ట్రై ఫ్లూ మీజోపిరిమ్ 0.48 మీ. లీ/ లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలన్నారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ రైతులు పంటల సరలిని లాభదాయకంగా ఉండే రకాలను ఎన్నుకోవాల న్నారు. రైతులు సొంతంగా విత్తనోత్పత్తి చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్త డా చల్ల వెంకటనరసింహా రావు, సర్పంచ్ వెంటపాటి దుర్గారావు, ఏడిఏ మల్లికార్జునరావు,డిఆర్సిఏడిఏ జయ రామలక్ష్మి, గౌరీదేవి, రామతులసి,దుర్గారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారత స్కౌట్స్, గైడ్స్ జిల్లా స్థాయి శిక్షణ పూర్తి




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారత్ స్కౌట్స్, గైడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్కౌట్ మాస్టర్స్, గైడ్ కెప్టెన్ల (కోసం) కోర్సులో భాగంగా నిర్వహించిన కాకినాడ జిల్లా స్థాయి ప్రాథమిక శిక్షణ తుని మండలం దొండపాకలో విజయవంతంగా ముగిసింది. ఈ నెల 17 తేదీ నుండి 23 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది స్కౌట్ మాస్టర్లలో 30 మంది గైడ్స్ వేప్పెండ్లుగా శిక్షణ తీసుకున్నారు. ఇందులో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల నుండి ఎల్ల విజయ శేషు కిరణ్, డి.సుబ్బారావు కూడా ఈ శిక్షణకు సంయుక్తంగా హాజరై శిక్షణ పొందారు. దీంతో పాటుగా శంఖవరం ఆదర్శ పాఠశాలలోని స్కౌట్స్ యూనిట్ ఏర్పాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసారు. ఈ మేరకు పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ కె.కృష్ణవేణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శంఖవరం మండల విద్యాశాఖ అధికారి 1 సూరిశెట్టి వెంకట రమణ తన ప్రతిస్పందనను తెలిపారు. స్కౌట్స్, గైడ్స్ ఉద్యమం యువతలో దేశభక్తి, సేవాభావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. వారం రోజుల శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకొని ఆదర్శ పాఠశాలకు తిరిగి వచ్చిన ఉపాధ్యాయులు కిరణ్, సుబ్బారావు కృషిని ప్రశంసిస్తూ మండల విద్యాశాఖ అధికారి 2 పి.గోవింద్ అభినందనలు తెలిపారు.

## జనసంఘ పార్టీ వ్యవస్తాపకుడు 108వ జయంతి



**మండపేట నియోజవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాయవరం మండలం సోమేశ్వరం గ్రామంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు శాకా దుర్గ శ్రీనివాస్ అధ్యక్షతన ఏకాత్మతా మానవతావాద సృష్టికర్త అంత్యోదయ సిద్ధాంథ రూపశిల్పి జనసంఘ పార్టీ వ్యవస్తాపకుడు శ్రీ పండిట్ దీనదయాళ్ ఉపాద్యాయ 108వ జయంతివేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు విచ్చేసి దీనదయాళ్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిట్ దీనదయాళ్ ఉపాద్యాయ గొప్ప తత్వవేత్త రాజకీయవేత్తని అంత్యోదయసిద్దాంత రూపకర్తని ప్రభుత్వ ఫలాలు అట్టడుగు స్తాయివరకూ చేరాలనేదే ఆయన ఆకాంక్ష అని దాన్ని ఆదర్శంగా తీసుకుని వాజ్ పెయ్ అన్నయోజన అంత్యోదయ పధకం ప్రవేశపెట్టారన్నారు. అలానే ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వసంక్షేమపథకాల పలాలు అట్టడుగు జనాలకు చేరేందుకు కృషిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లొల్ల సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు, ఈరెళ్ళ కృష్ణమూర్తి,నిమ్మకాయల సాయిరాం ప్రసాద్, మద్దిపాటి బ్రహ్మయ్య చౌదరి,అంగర జనార్ధన స్వామి, కొత్తపల్లి శ్రీదేవి, శాకా నాగేంద్ర,శాకా ధనుంజయ, బొబ్బా సూర్య ప్రకాష్ మరియు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు
# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్






**భద్రాద్రి కొత్తగూడెం, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఐడిఓసి లోని సమావేశ మందిరంలో బుధవారం రోడ్డు భద్రతపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా , ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించ కుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల వివరాలు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై కేజీ వీల్స్ తిరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించడానికి జాతీయ రహదారి పక్కల ఉన్న గ్రామాలలో పోలీసు కళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ఫస్ట్ రెస్పాండర్‌గా ఉండేందుకు జాతీయ రహదారుల పక్కన ఉండే పెట్రోల్ బంకులు, దాబాలలో పని చేసే వారికి, యువతకు, ప్రథమ చికిత్స, సీపీఆర్‌పై అవగాహన కలిగించాలన్నారు. జిల్లా పరిధిలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు. అటవీ ప్రాంతం ఉన్న ప్రాంతాల్లో నెమ్మదిగా వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని రవాణా శాఖాధికారి సదానందంకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఆర్.అండ్.బి ఈఈ వెంకటేశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానాజీ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఓ రవిబాబు, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, ఇల్లందు మున్సిపల్ కమిషనర్లు, కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టు ఫోరం కరపత్రం ఆవిష్కరణ

**- కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారే**

**భద్రాద్రి కొత్తగూడెం, విశ్వం వాయిస్ న్యూస్ :** దళిత జర్నలిస్టులకు సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రత్నకుమార్ తెలిపారు. దళిత జర్నలిస్టుల చైతన్య సభకు హాజరు కావాలని, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరించిన అనంతరం ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్స్ త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందని దళితులంటే ఎనలేని ప్రేమ కాంగ్రెస్ పార్టీకి ఉందని దానికి నిదర్శనమే తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ అని అన్నారు. దళిత జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర నాయకత్వానికి తెలియజేస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, జర్నలిస్టులు వినోద్ కుమార్, కంచు శ్రీను, రాయల పోలయ్య, నూనె హనుమంతరావు ఎన్ కృష్ణ, ఎం రమేష్, సోమేశ్, తదితరులు పాల్గొన్నారు.



## అసైన్ భూములకు ఉచిత హక్కులు కల్పించిన వివరాలన్నీ
# వెబ్ ల్యాండ్లో ప్రస్ఫుటంగా కనిపించేలా అప్లోడ్ చేయాలి

**- జిల్లా కలెక్టర్ అర్ మహేష్‌కుమార్**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డి పట్టాలు జారీ చేసి 20 సంవత్సరాలు దాటిన అసైన్ భూములకు ఉచిత హక్కులు కల్పించిన వివరాలన్నీ వెబ్ ల్యాండ్లో ప్రస్ఫుటంగా కనిపించేలా అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రెవెన్యూ సిబ్బం దిని ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లో జిల్లా రెవిన్యూ అధికారి ఆర్డీవోలు రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించి అసైన్ భూములు, 22 ఏ భూములు విలేజ్ సర్వీస్ ఈనామ్ భూములు, అడంగల్ వివరాలు డివిజన్ల వారీగా సమీక్షిం చారు. ఈ సందర్భంగా జి లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అంశంపై ఎక్సర్సైజ్ చేసి పూర్తి వివరాలను అప్లోడ్ చేయాలని ఆదేశించారు ఇప్పటికే ఈ భూములకు వివరాలు ఉన్నతాధికారులు కోరి ఉన్నారని క్షేత్రస్థాయిలో భౌతికంగా విచారించి ఆ యొక్క వివరాల సేకరణకై పూర్తి ఎక్సర్సైజ్ నిర్వహించి స్పష్టమైన వివరాలను అప్లోడ్ చేయాలన్నారు. 20 సంవత్సరాలు పైబడిన అసైన్ భూము లలో ఒరిజినల్ ఎస్సైని ఉన్నారా లేదా లీగల్‌గా ప్రకారం వారి వారసులు ఉన్నారా థర్డ్ పార్టీ వారు అనుభవదారులుగా ఉన్నది కూడా వివరాలు సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషా డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు ఆర్డీవోలు జి కేశ వర్ధన రెడ్డి, జె వి వి సత్య నారాయణ, రెవెన్యూ సిబ్బంది తేజేశ్వరరావు చినబాబు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రగతికి పాటు పడుతున్న
# 'ఇది మంచి ప్రభుత్వం'

- లక్ష్మీపురం పంచాయతీ పట్టుచీరలో ఇంటింటా స్టిక్కర్లు
- టిడిపి ఎటపాక ఎస్టీ సెల్ అధ్యక్షులు కణితి మధు ఆధ్వర్యంలో



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అందరి మంచి కోరుతూ రాష్ట్ర ప్రగతికి పాటు పడుతూ ప్రజలతో "ఇది మంచి ప్రభుత్వం' అనిపించుకుందని టిడిపి ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు అన్నారు. దిగ్విజయంగా 100 రోజుల ప్రజాపరిపాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా లక్ష్మీపురం పంచాయతీ పట్టుచీర గ్రామంలో బుధవారం ఎటపాక మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కణితి మధు ఆధ్వర్యంలో వంద రోజుల పరిపాలన పథకాల అమలు తీరును ఇంటింటా ప్రజలకు వివరిస్తూ డోర్ స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు మాట్లాడుతూ కూటమి సర్కారు ఏర్పడిన మూడు నెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి రాష్ట్ర ప్రజలంతా మెచ్చుకునే విధంగా జరిగిందని, రానున్న ఐదేళ్లలో అన్ని పథకాల అమలుతో పాటు అభివృద్ధి బాటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే మొట్టమొదటి స్థానంలో ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామకమిటీ అధ్యక్షులు ఉండేటి వెంకన్న, వాసంశెట్టి రామకృష్ణ, తెల్లం సత్యం, వాసం రాజు, ముత్తులు రాంబాబు, గాంధీ, రమణ, లక్ష్మీపురం పంచాయతీ సెక్రెటరీ కిరణ్, పండ లక్ష్మి, దుర్గ, సర్వేయర్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర ఆలయంలో
# హుండీ దొంగకి జైలు శిక్ష

**దేవాలయ హుండీలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తికి సంవత్సరం జైలుశిక్ష**



**రాయవరం మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** సోమేశ్వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సోమేశ్వర ఆలయంలో హుండీ దొంగతనానికి పాల్పడిన ఓరుగంటి ఏసు అను వ్యక్తికి సంవత్సరం జైలు శిక్ష విధించిన అనపర్తి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎమ్.వంశీకృష్ణ. 20/10/2022వ తేదీన సోమేశ్వరం గ్రామంలోని శ్రీ సోమేశ్వ ర స్వామి ఆలయంలో హుండీని పగలగొట్టి నగదు దోచుకున్న ఘటనపై 21/10/2022వ తేదీన రాయవరం పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 214/2022 గా అప్పటి ఎస్ఐ సురేష్ కేసు నమోదుచేసి ముద్దాయిని అరెస్ట్ చేసి కేసు దర్యాప్తు చేయడం జరిగింది.ఈ కేసులో ముద్దాయిపై నేరారోపనలు ఋజువు కావడంతో ముద్దాయికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు మండపేట రూరల్ సిఐ దొరరాజు తెలియజేసారు.ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడేందుకు సహకరించిన అనపర్తి కోర్ట్ ఏపిపి బి.సిద్ధార్థ ని రాయవరం సిఐ గా పనిచేసిన సురేష్ మరియు ప్రస్తుత సిఐ బుజ్జిబాబు,కోర్ట్ కానిస్టేబుల్ సత్య కుమార్, మరియు కేసు విచారణను దగ్గరుండి పర్యవేక్షించిన మండపేట రూరల్ సీఐ దొరరాజు ని జిల్లా ఎస్పి అభినందించారు.

# లొల్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**రాయవరం మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** లోల్ల సోమేశ్వరం గ్రామ స్థానిక రైతు సేవ కేంద్రంలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి నట్లు మండల వ్యవసాయ అధికారి కే. ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటిగా క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి తదుపరి రైతు సేవా కేంద్రంలో రైతులకు పొలం తెలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాల గురించి వివరించడం జరిగినది. వ్యవసాయ శాఖలో ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పథకాలు కార్యక్రమాల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. అదేవిధంగా అనుబంధ రంగాలతో వ్యవసాయానికి అదనపు ఆదాయం సాధించే విధంగా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే విధంగా శాస్త్ర సాంకేతిక పద్ధతులను జోడించి వ్యవసాయాన్ని చేయాలని రైతులకు వివరించడం జరిగింది. అదే విధంగా ప్రతి రైతు కూడా ఆరెకరంలో ప్రకృతి సేద్యం చేపట్టాలని.దీనివలన




ఆరోగ్యకరమైన ఎటువంటి రసాయనిక పురుగు మందుల అవశేషాలు లేనటువంటి పంట వస్తుంది కాబట్టి మన ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని గమనించి ప్రతి ఒక్కరూ ప్రకృతి సేద్యం వైపు అడుగులు వేయాలని పిలుపునివ్వడం జరిగింది. అదే విధంగా పశుసంవర్ధక శాఖ గురించి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి పశు బీమా అమలులో ఉన్నదని దీనిని పాడి రైతులందరూ కూడా ఉపయోగించుకోవాలని తెలియపరిచారు. మత్స్యశాఖ అధికారి వి.రమణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా మత్స్య శాఖలో ఉన్నటువంటి పథకాలను రైతులకు వివరించడం జరిగినది.లోల్ల గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా రైతులు ఆర్థికంగా ఈ శాస్త్ర సాంకేతిక పద్ధతులను ఉపయోగించుకుని మంచి దిగుబడులు సాధించాలని విజ్ఞప్తి చేశారు. సోమేశ్వరం గ్రామ నాయకులు శాఖ కోటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై బరకాలు స్ప్రేయర్లు అందే విధంగా చూడాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో లోల్ల గ్రామ సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు,లోల్ల ఎంపీటీసీ సభ్యులు వైట్ల సతీష్ ,గ్రామ నాయకులు సుంకవల్లి గంగరాజు, గ్రామ రైతులు, సోమేశ్వర గ్రామ సెక్రెటరీ వెంకటరత్నం,గ్రామ వ్యవసాయ సహాయకులు తేజ,హరిబాబు, పశు సంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.




# సంక్షేమ పథకాలు చిత్తశుద్ధితో అమలు చేస్తాం

- ప్రజలకు సేవ చేయడమే మా కూటమి ప్రభుత్వ ధ్యేయం
- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజలకు సేవ చేయడమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. బుధవారం 38, 40, 41 డివిజన్లకు సంబంధించి మూలగొయ్యి సెంటర్‌లోని స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహం వద్ద "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భముగా ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో నెరవేర్చుతూ వాటి ప్రయోజనాలను ప్రజలకు అందించి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెడుతూ చివర లబ్ధిదారుని వరకు చేరుకునే విధంగా చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. అందుకు నిదర్శనం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఈ వంద రోజులు పాలన దానికి ఉదాహరణ అన్నారు. ఒకవైపు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మరోవైపు అన్న క్యాంటీన్లు, గత ప్రభుత్వం రైతు వద్ద కొన్న ధాన్యానికి బకాయిలను చెల్లించక పోతే, నేడు ఆ బకాయిలు కూటమి ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా చూసేందుకు ఆంధ్ర ప్రదేశ్ పౌరులు కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు. ఏ ఒక్కరూ ఇబ్బంది పడవద్దు అని గత ప్రభుత్వం చేసిన బకాయిలన్నింటిని కూటమి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాలరాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేందుకే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల ద్వారా ప్రజా వేదికలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి భవిష్యత్తులో కూడా మీ సహాయ సహకారాలు, మీ అభిమానం ఇదే విధంగా కొనసాగాలని ఆయన కోరారు. అలాగే రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వరద బాధిత రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నష్టపరిహారం

**- మంత్రి సుభాష్**

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ :** గోదావరి వరదల మూలంగా పశు సంపదను కోల్పోయిన రైతులకు ఇచ్చిన మాట ప్రకారం త్వరితగతిన నష్టపరిహారం అందించడం జరిగిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. బుధవారం సాయంత్రం కే గంగవరం మండలం కుందూరు గ్రామంలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొని ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గడిచిన వంద రోజుల్లో చేసిన సంక్షేమం అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అంతకు ముందు గత జూలై ఆగస్టు నెలలో గోదావరి కి సంబంధించిన వరదల మూలంగా పశు సంపదను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2024 గోదావరి వరదల కారణంగా కే గంగవరం మండలం కోట గ్రామంలో గొల్ల సామాజిక వర్గానికి చెందిన నలుగురు రైతులు 34 గొర్రెలు,రెండు గేదెలను కోల్పోయారని,వరదల సమయంలో వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించినప్పుడు కోల్పోయిన గొర్రెలు పశువులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చామని, ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేరుస్తూ 34 గొర్రెలకు రూ.1,25,000,రెండు గేదెలకు 75 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టి ఆర్- 27 కింద జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన నిధులను చెక్కుల రూపంలో లబ్ధి



దారులకు అందజేశామన్నారు.ఇంత తక్కువ సమయంలో నష్టపరిహారం అందించిన ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాత్రమే అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ కాలంలో ముక్తేశ్వరం కోటిపల్లి ని కలుపుతూ వంతెనను కచ్చితంగా నిర్మిస్తామన్నారు. కుందూరు గ్రామంలో శిథిలావస్థలో ఉన్న శివాలయాన్ని పునర్నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో పేదరికం నిర్మూలించే దిశగా కృషి చేస్తానన్నారు. నియోజక వర్గ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు త్వరలోనే ఆసుపత్రి నిర్మాణం చేపట్టే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. రామచంద్రపురంలో సరైన వైద్య సదుపాయాలు లేక మెరుగైన వైద్యం కోసం కాకినాడకు వెళ్తున్నారని, కాకినాడలో ఒక పిఆర్ఓ నియమించి ఆరోగ్యశ్రీలో కవరు కానీ రోగాలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం చేయించే బాధ్యత తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. గడచిన ఐదు సంవత్సరాలలో



రాష్ట్రం ఆర్థికంగా విధ్వంసానికి గురైందన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధి అందించే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. 16,437 టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేశారన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా సామాజిక పెంచలను 3000 నుంచి 4 వేలకు పెంచి,పెంచిన వెయ్యి రూపాయలతో కలిపి జూలై నెలలో 7000 రూపాయలు పింఛన్గా అందించామన్నారు. సుమారు 65 లక్షల 18 వేల మందికి ప్రతినెలా పింఛను అందిస్తున్నామని పేర్కొన్నారు. వికలాంగుల పింఛన్లను 3000 నుంచి 6 వేలకు పెంచామని,కిడ్నీ డయాలసిస్ దీర్ఘకాలిక వ్యాధులు మూలంగా బాధపడుతున్న బాధితులకు 10 వేల రూపాయలు పింఛన్ అందిస్తున్నామన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన బాధితులకు 15 వేల రూపాయలు పింఛను ఇవ్వడం ద్వారా వారి కుటుంబ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే తీసుకుందని తెలిపారు. అన్న క్యాంటీన్ లను ప్రారంభించి పూటకి కేవలం ఐదు రూపాయల తోనే అల్పాహారం,మధ్యాహ్నం సాయంత్రం భోజనం అందిస్తున్నామన్నారు. ప్రజలను పట్టి పీడిస్తున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని తెలిపారు.విజయవాడ ను వరద చుట్టుముట్టిన సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి అధికారులు నాయకులను వరద సహాయక చర్యల్లో పాల్గొనేలా ఆదేశించారన్నారు. వరదలో చిక్కుకున్న కుటుంబాలకు టిఫిన్ రెండు పూటలా భోజనం అందించామన్నారు. వరదల మూలంగా పాడైన ఇళ్లను రోడ్లను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫైర్ ఇంజన్లను విజయవాడకు తీసుకువచ్చి శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. పాడైన వెహికల్స్‌ను బాగు చేయించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ వరద బాధితులకు ప్రత్యేక ప్యాకేజీ కింద ఆర్థిక సహాయం ప్రకటించింది అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద నమ్మకం పై సుమారు 350 కోట్ల రూపాయలు స్వచ్ఛంద సంస్థలు, తదితరుల నుంచి విరాళాలు అందాయని అది కేవలం ముఖ్యమంత్రిపై ప్రజలకు ఉన్న నమ్మ కంతోనే సాధ్యమైందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా 6 కోట్ల రూపాయలు, ఆయన కుటుంబం నాలుగు కోట్ల రూపాయలు విరాళం ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకట్రావు, ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ తదితర ఆక్రమిత భూములలో విద్యుత్ సరఫరా నిలుపుదల

**- జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్** : అమలాపురం సెప్టెంబర్ 25: సర్వే నెంబర్లు, అనుమతులు లేకుండా దేవాదాయ తదితర ఆక్రమిత భూములలో నిర్వహిస్తున్న అక్రమ ఆక్వా చెరువులకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ట్రాన్స్కో, మత్స్య శాఖ, పోలీస్ విభాగాలను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మత్స్యశాఖ, రెవెన్యూ శాఖ సిబ్బందితో ఆక్రమిత చెరువుల నివేదికలను పరిశీలించి వాటి నియంత్రణకై చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మల్కిపురం, రాజోలు, మామిడికుదురు మండలాలలో 688 ఎకరాలలో విస్తరించి 292 రైతుల ఆధీనంలో సాగవుతున్న ఆక్వా రంగానికి సంబంధించి రెవెన్యూ సర్వే జలవనరులు, మత్స్యశాఖ, సచివాలయ సిబ్బంది బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. సర్వే నెంబర్లు గ్రామాల వారీగా భూముల స్థితిగతులపై క్షుణ్ణంగా సమీక్షించారు. ఆ ప్రకారం సముద్ర తీరానికి 200 మీటర్లు 500 మీటర్లు లోపల ఉన్న చెరువులు విస్తీర్ణం భూ స్వభావం, సర్వే నెంబర్లు ఉన్నవి, సర్వే నెంబర్లు లేని భూములలో దేవాదాయ ధర్మాదాయ శాఖ, పట్టా భూమి, జిరాయితీ భూమి, గయ్యాళి వారీగా విశ్లేషించి ఆక్రమిత చెరువుల నిర్వహణపై అడ్డుకట్ట వేసేందుకు చర్యలకు ఉపక్రమించామన్నారు. ఈ నివేదికల ఆధారంగా ఇటీవల జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్జీటీ) సర్వే నెంబర్ల వారీగా స్టే ఆర్డర్ జారీ చేసిన అక్రమ ఆక్వా చెరువులకు సంబంధించి వెంటనే అఫిడవిట్ ను ఎన్జీటీకి జిల్లా మత్స్య శాఖ అధికారి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మిగిలిన ఆక్రమిత అనుమతులు లేని ఆక్వా చెరువులకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ సమతుల్యత చట్టాలను ఉల్లంఘించడంతోపాటుగా సర్వే నెంబర్లు లేకుండా అక్రమంగా తీర ప్రాంతంలో నిర్వహిస్తున్న అక్రమ ఆక్వా కల్చర్, చేపల చెరువులు అక్రమ ఇసుక తవ్వకాలు కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టిసారించాలని రెవెన్యూ మత్స్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పోలీస్ సూప




రింటెండెంట్ బి.కృష్ణారావు మాట్లాడుతూ ఆక్రమిత అనాథరైజ్డ్ చెరువులకు సంబంధించి విద్యుత్ సరఫరా నిలుపుదల చేసేందుకు అవసరమైన పోలీస్ రక్షణను మత్స్యశాఖ, ట్రాన్స్కో విభాగాలకు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి ని షాతి, ఆర్డీవో జి.కేశవర్ధన్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్. శ్రీనివాస్, ట్రాన్స్కో ఈఈ రవికుమార్, తహశీల్దార్లు మృత్యుంజయరావు, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిట్టిబ్బాయి విగ్రహాన్ని తొలగించేందుకు కుట్ర



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మాజీ ఎమ్మెల్యే చిట్టిబ్బాయి విగ్రహాన్ని తొలగించేందుకు కుట్ర జరుగుతుందని శెట్టిబలిజ నేతలు మండిపడ్డారు. డివైడర్‌లో ఉన్న విగ్రహాలు వదిలేసి రోడ్డుకు దూరంగా ఉన్న చిట్టబ్బాయి విగ్రహాన్ని తొలగించేందుకు కొంతమంది కోర్టులను ఆశ్రయించడం దారుణమన్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టబ్బాయి అమలాపురం పట్టణానికి శాసనసభ్యునిగా ఎన్నో సేవలు చేశారని అటువంటి వ్యక్తి విగ్రహాన్ని తొలగించేందుకు సిద్ధపడటం దారుణమైన చర్యగా శెట్టిబలిజ నేతలు అభివర్ణించారు. అంతకుముందు నేతలు సమావేశమై విగ్రహాన్ని తొలగించే ప్రక్రియను న్యాయ పరంగా అడ్డుకోవాలని నిర్ణయించారు.

## అమలాపురంలో దద్దరిల్లిన గోవింద శంఖారావం

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం బుదవారం అమలాపురం పట్టణం, మహిపాల వీధిలోని శ్రీవేంటే



శ్వరస్వామి వారి ఆలయం వద్ద నుండి బుధవారం సాయంత్రం ప్రారంభమైన గోవింద శంఖారావంలో పాల్గొని, ఇటీవల తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వాడించిన వారిని శిక్షించాలని కోరుతూ, నిరసన తెలిపిన కార్యక్రమంలో పాల్గొన్న, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు. బి జె పి నాయకుడు నల్లా పవన్ యన్.డి.ఏ. కూటమి నాయకులు, మహిళలు మరియు స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులకు అదేశాలు

**- మంత్రి సుభాష్**

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రానున్న రబీ సీజన్ లోగా రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశించారు. బుధవారం రామచంద్రపురం పట్టణం లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో రైతు సమస్యలను తెలుసుకుని పరిష్కరించే ఉద్దేశంతో నీటిపారుదల, వ్యవసాయం, రోడ్లు భవనాలు, గ్రామీణ నీటి సరఫరా, డ్రైన్ల శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. నియోజకవర్గంలోని రైతులు తమ సమస్యలను అధికారుల ముందు ఉంచారు. డ్రైన్లు, పంట కాలువలు గుర్రపు డెక్కతో నిండిపోయి ఉన్నాయని, రోడ్లు గుంతల మయంగా ఉన్నాయని, నీటిపారుదల వ్యవస్థ సరిగాలేదని,కొన్ని ప్రాంతాలలో మంచినీటి కొరత కూడా ఉందని రైతులు తమ సమస్యలను అధికారులకు మంత్రి సమక్షంలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పంట కాలువలు, డ్రైన్లలను సరిగా నిర్వహించకపోవడం రైతు సమస్యలపై దృష్టి



సారించకపోవడంతో ఈనాడు సమస్యలు అధికమై రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులు తమ సమస్యలను తెలుపడానికి నియోజకవర్గ స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సంబంధిత కమిటీ లో మండలాల నుంచి ఇద్దరి నుంచి ముగ్గురు రైతులు, రామచంద్రపురం పట్టణం నుంచి ఇద్దరు రైతులు, రైతు సంఘాల నుంచి సభ్యులుగా ఉండాలన్నారు.కమిటీ వివరాలు అధికారులకు తెలియజేయాలన్నారు. రైతు సమస్యలు ఏవైనా సంబంధిత కమిటీ ద్వారా అధికారులకు తెలపాలన్నారు.ప్రస్తుతం నియోజకవర్గంలో సమస్యలు అధికంగా ఉన్నాయని పంట, మురుగు కాలువలు గుర్రపు డెక్కతూడు తో పూ డుకుపోయి భారీ వర్షాలు వరదల సమయంలో పంట పొలాలు ముంపుకు గురయ్యి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రానున్న రబీ సీజన్ నాటికి పంట కాలువలు మురుగు కాలువలలో గుర్రపు డెక్కతూడు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంట కాలువలలో పూడిక మూలంగా శివారు పంట పొలాలకు నీరు అందట్లేదని పూడికతీత పనులు చేపత్తలన్నారు. రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని,రోడ్లు భవనాల శాఖ అధికారులు రోడ్లపై గుంతలు పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో మంచినీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. పాడైపోయిన లాకులకు అవుట్ ఫాల్ స్లూయిస్‌ల వద్ద షట్టర్లకుకు మరమ్మత్తులు నిర్వహించాలని హెడ్ వర్క్స్ అధికారులకు సూచించారు. రైతు సమస్యలు ఏవైనా సరే తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాము,రామచంద్రపురం తెలుగు రైతు విభాగం అధ్యక్షులు శివ ప్రసాద్, జల వనరులు వ్యవసాయం గ్రామీణ నీటి సరఫరా, డ్రెయిన్లు తదితర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణలు మేథో వికాసానికి దోహదం

**గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయాల్లో జరిగే తరగతులకు హాజరవ్వటం ద్వారా వారిలో మేథోవికాసం మరింతగా పెరుగుతుందని కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ అనుబంధమైన ఉంగుటూరు మండలం మానికొండ గ్రామంలోని బ్రాంచి గ్రంథాలయం అధికారి ఎల్.హరికృష్ణ అన్నారు.



పిల్లలకు వేసవి సెలవుల సందర్భంగా ప్రత్యేకంగా వేసవి విజ్ఞాన తరగతులు గత ఎనిమిదిరోజులుగా ఉత్సాహ పూరితవాతావరణంలో కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ విద్యార్థులతో కథలు చదివిస్తున్నారు. చక్కని చేతి రాతపై పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. చదరంగం, క్యారమ్స్ , లూడో వంటి ఆటలు పోటీలు సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గన్నారు.

## వైఎస్ షర్మిల ఇచ్చిన పిలుపు మేరకు థాలి బచావో కార్యక్రమం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదుట డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగినది. నాయకులు స్టీలు పల్లాలు గరిటెలతో శబ్దం చేస్తూ నిరసన చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ హాజరైనారు. ఆయన మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని, నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలు ఇస్తామన్నారు, తల్లికి వందనం ప్రభుత్వ పథకం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 ఇస్తానన్నారు, ఈ హామీలన్నీ ఏమయ్యాయని ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు, ఇప్పుడు వరకు అమలు చేయలేదని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపరిచిన దాఖలు లేవని ప్రతినెలా పెన్షన్ తప్ప ఏమీ ప్రజలకు అందడం లేదని, వంద రోజులు పండగ చేసుకుంటుందని ఏమి సాధించారని పండగ చేసుకుంటున్నారని ఈ కుటుంబ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంటింటికి 100 రోజులు పండగ స్టిక్కర్లు అంటించటం కోసం ప్రభుత్వం ఉద్యోగులను ఇంటింటికి తిప్పి వాడుకుంటున్నారని అన్నారు. దీని మీద ఈరోజు కలెక్టర్కు రిఫరెంటేషన్ ఇస్తున్నామని వెంటనే అమలు చేయని పక్షంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుపతి లడ్డుపై వచ్చిన అనుమానాలను ప్రభుత్వం వెంటనే సిబిఐ దర్యాప్తుకి ఇచ్చి దోషులను వెంటనే శిక్షించాలని ప్రజలకు వచ్చిన అపోహలను పోగొట్టాలని అన్నారు. పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని చంద్రబాబు మాట నిలబెట్టుకోవాలని అన్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ సుభాషిని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అమలు చేయకుండా తిరుపతి లడ్డు అంశాన్ని తీసుకువచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు చీకట్లో అబ్బాయి ,యార్లగడ్డ రవీంద్ర, జిల్లా బీసీ సెల్ చైర్మన్ కొడుపూడి శ్రీనివాస్ ,ఎస్సీ సెల్ చైర్మన్ వడ్డీ నాగేశ్వరరావు, మాచవరపు శ్రీమన్నారాయణ ,వాకపల్లి రాంబాబు, అప్పన రామకృష్ణ, చిలకపాటి శ్రీధర్, అడపా మాచరయ్య, మొల్లేటి వెంకటేశ్వరరావు అరిగెల రాంబాబు, కొండేటి వెంకటేశ్వరరావు, కొండేటి స్టాలిన్, బొంతు రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని వివోఏలు ఐటిడిఏ వద్ద ఆందోళన







**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు డివిజన్ పరిధిలో నాలుగు మండలాల్లో ఉన్న వివోఏ లు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సమస్యలు పరిష్కరించాలని సిఐటియూ ఆధ్వర్యంలో ఐటీడీఏ వద్ద ఆందోళన చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రంపచోడవరం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒక తీరు ఈ నాలుగు మండలాల్లో ఒక తీరు వెలుగు వివో ఏల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులర్ ను రద్దు చేయాలని, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గ్రామ సంఘాల నుండి ఇవ్వాల్సిన 2000 రూపాయలు తక్షణమే చెల్లించాలని అన్నారు. నాలుగు మండలాల్లో ఉన్న సీసీలు. ఏపియం లతో ఐటీడీఏ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయాలని అన్నారు. తదితర డిమాండ్లతోటి సిఐటియు ఆధ్వర్యంలో వెలుగు వివోఏలు బస్టాండ్ నుండి ఐటీడీఏ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం డిమాండ్లతో కూడినటువంటి వినతిపత్రాన్ని నాలుగు మండలాల స్పెషలాఫీసర్ అంబేద్కర్ గారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు.ఎర్రంశెట్టి శ్రీనివాసరావు. గిరిజన సంఘం జిల్లా నాయకులు.సీసం సురేష్. సిఐటియు మండల కార్యదర్శి పొడియం లక్ష్మణ్. సిఐటియూ మండల కమిటీ సభ్యులు కారం సుబ్బారావు. వివో ఏల యూనియన్ జిల్లా అధ్యక్షులు గొర్రె లక్ష్మయ్య. నాయకులు రాము. సుందరి. దుల్లమ్మ. లీలావతి. రత్న కుమారి. శ్రీరీష. కొండ. తదితరులు పాల్గొన్నారు

# ఇద్దరు అంతర్ జిల్లా నేరస్తులు అరెస్టు

- 400 గ్రాముల బంగారు ఆభరణాలు రికవరీ.
- రికవరీ చేసిన నగదు విలువ సుమారు 15,30,000/-
- ఆస్తి నేరాలపై ప్రత్యేక క్రైమ్ టీంల ద్వారా ప్రత్యేక నిఘా
- జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గత నెల 28 న రాత్రి కొవ్వూరు పట్టణం ఐసిఐసిఐ బ్యాంక్ వీధిలోగల అపార్ట్మెంట్లో కట్టా ఉషా శ్రీ అనువారి ఇంట్లో జరిగిన దొంగతనం కేసు ఛేదింపు, 25న ఉదయం 07-30 గంటల సమయంలో కొవ్వూరు పట్టణం రోడ్డు కం రైల్వే బ్రిడ్జి వద్ద నిడదవోలు వైపు రోడ్డులోని బస్సు స్టాప్ వద్ద ఈ కేసులో ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చెయ్యడం అయినది మరియు చోరికి గురైన సొత్తును స్వాదీనం చేసుకోవడం అయినది. ముద్దాయిల వివరములు. పొన్నాడ రవిశంకర్ దానవాయిపేట రాజమహేంద్రవరం,లంకలపల్లి నాగరాజు చాణక్య మాస్టర్ మైండ్ స్కూలు వద్ద, బీమవరం, కేసు వివరములు:కొవ్వూరు పట్టణంలో ఐసిఐసిఐ బ్యాంక్ వీధిలోగల మహమ్మద్ మహారాజ్కి చెందిన అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న కట్టా ఉషశ్రీ అనువారు సెప్టెంబర్ 26 రాత్రి సుమారు 11.00 గంటల సమయంలో ఇంటి తలుపులు వేసుకుని వారి బెడ్ రూములో పడుకుని, మరుసటి రోజు తెల్లవారుజామున సుమారు 4.30 గంటలకు లేచి చూసేసరికి బీరువా తలుపులు తెరచి ఉండి, బీరువాలో ఉండవలసిన బంగారుపు వస్తువులను, నగదును, అన్డ్రాయిడ్ సెల్ ఫోన్ ను మరియు అపార్ట్మెంట్ సెల్లార్లో ఉంచిన ఏపీ39 సీ ఈ 3392 నంబరు గల ఆక్టివా మోటారు సైకిలును ఎవరో దొంగిలించినారని కట్టా ఉషశ్రీ అనువారు ఫిర్యాదు చేయగా, అతని పిర్యాదుపై కొవ్వూరు టౌన్ పోలీసు స్టేషన్లో క్రైమ్ నెంబర్ 227/2024 యు/సెక్షన్., 331(4), 305(a) బిఎన్ఎస్గా కేసు నమోదు చేయటమైనది. తూర్పుగోదావరి జిల్లాఎస్పీ డి.నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు కొవ్వూరు ఎస్డిపిఓ జి.దేవకుమార్ పర్యవేక్షణలో కొవ్వూరు పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.విశ్వం ఆధ్వర్యంలో సిబ్బందిని రెండు టీంలుగా ఏర్పరచి, ఒక్కొక్క టీంకు ఒక సబ్ ఇన్స్పెక్టర్లను ఇన్చార్జ్లుగా నియమించి, దర్యాప్తు చేసి పైతెలిపిన ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి పై కేసుకు సంబందించిన సుమారు 400 గ్రాముల బంగారుపు వస్తువులు, అన్డ్రాయిడ్ సెల్ ఫోన్ మరియు ఏపీ39 సీ ఈ3392 నంబరు గల ఆక్టివా మోటారుసైకిలు మొత్తం వెరసి రూ.15,30,000/- విలువ కలిగిన సొత్తును స్వాదీనం చేసుకోవడమైనది. అంతేగాక వారు చెప్పిన సమాచారం ఆధారంగా ఈ కేసులలో దొంగిలించబడిన మరికొన్ని బంగారు వస్తువులను భీమవరం మణప్పురం ఫైనాన్సు నుండి రికవరీ చెయ్యవలసి ఉన్నది. పై మొదటి ముద్దాయి పొన్నాడ రవిశంకర్ తండ్రి వీరబాబుపై గతములో పశ్చిమగోదావరి జిల్లాలో 22 దొంగతనముల కేసులు, విశాఖపట్నం 16 దొంగతనముల కేసులు, తూర్పుగోదావరి జిల్లాలో 2 దొంగతనముల కేసులు, శ్రీకాకుళం జిల్లాలో 2 దొంగతనం కేసులు, విజయనగరం జిల్లాలో 1 దొంగతనం కేసు మరియు అనకాపల్లి జిల్లాలో 1 దొంగతనం కేసు మొత్తం 44 కేసులు ఉన్నవి. సదరు కేసులలో 14 కేసులలో శిక్షపడి జైలు శిక్ష అనుభవించి ఉన్నాడు. ఇటీవల కాలములో 2024 ఏప్రిల్ నెల వరకు జైలులో ఉండి, ఏప్రిల్ నెలలో విడుదల అయినాడు. పై రెండవ ముద్దాయి అయిన లంకలపల్లి నాగరాజు గతములో భీమవరంలో క్రికెట్టు బెట్టింగ్ కేసు మరియు పాలకోడేరు పోలీస్ స్టేషన్ పరిదిలో హత్యాయత్నం కేసులో జైలు వెళ్లి వచ్చాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఆస్తి నేరాలపై ప్రత్యేక క్రైమ్ టీంల ద్వారా ప్రత్యేక నిఘా ఉంచామని, ఆస్తి నేరాలను కట్టడం చేయడానికి ప్రత్యేక ప్లాన్ అఫ్ యాక్షన్ తో పనిచేస్తున్నామని అన్నారు. ఈ కేసును ఛేదించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన కొవ్వూరు టౌన్ ఇన్స్పెక్టర్ పి విశ్వం, కొవ్వూరు రూరల్ ఇన్స్పెక్టర్ కె విజయబాబు, కొవ్వూరు టౌన్ సబ్ ఇన్స్పెక్టర్లు పి.రవీంద్రబాబు,కే జగన్మోహనరావు, తదితర సిబ్బందిని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు అందజేసినారు.

# గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో ప్రపంచ ఫార్మసిస్ట్ వేడుకలు



**గుడ్లవల్లేరు, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ గుడ్లవల్లేరు శాఖ ఆధ్వర్యంలో. ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి శ్రీరామమూర్తి, డ్రగ్ ఇన్స్పెక్టర్, గుడివాడ నుండి విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ ఫార్మాసిస్ట్ విశిష్ట సేవలను గుర్తించడానికి. ప్రతి సంవత్సరం సెప్టెంబరు 25న ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం జరుపుకుంటున్నామని ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య అవసరాలు తీర్చడంలో ఫార్మసిస్ట్ పాత్ర అనే అంశంపై నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాట్లాడుతూ ఫార్మాసిస్టులను ఆరోగ్యప్రదాతలుగా వ్యాఖ్యానించారు. ఎన్నో సంవత్సరాలు శ్రమ పడితే ఒక ఔషధాన్ని రూపొందించగలమని దానికి రోగికి చెరువుగా తీసుకురావడంలో ఫార్మసిస్ట్ పాత్ర ఎంతైనా ఉందని తెలిపారు. విద్యార్థులంతా అన్ని సబ్జెక్టులలో ప్రాథమిక అంశాలను అవగాహన చేసుకోవాలని వైవిధ్యంగా ఆలోచించి నూతన ఔషధాలను మెడికల్ పరికరాలను వినూత్న పరిశోధనలు చేయాలని కోరారు. ఈ వేడుకలలో భాగంగా వ్యాసరచన వక్తృత్వ స్లోగన్ పోటీలను నిర్వహించగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రం మరియు బహుమతులను అందించారు. చివరగా ముఖ్యఅతిథిని మెమెంటో బహుకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తో పాటు ఐపిఏ గుడ్లవల్లేరు శాఖ ప్రెసిడెంట్ డాక్టర్ పి రవిష, సెక్రెటరీ డాక్టర్ ఏ సాయి దాత్రి, సభ్యులు ఎస్కే నాగూర్ మీరావలి మరియు అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనాభి, డాక్టర్ టి ప్రశాంతి డాక్టర్ టి బాలకఅష్ణ, టి శ్రావణి, వి ఎల్ వినోద్ కుమార్, డాక్టర్ వి రజిని తదితరులు పాల్గొన్నారు.

### ఎ.ఎ.ఎన్.ఎమ్, వి.వి.ఆర్.ఎస్.ఆర్

# హైస్కూల్‌లో స్పేస్ ఆన్ వీల్స్ కార్యక్రమం




**గుడ్లవల్లేరు, విశ్వం వాయిస్ న్యూస్:** ఇస్రో, విజ్ఞాన భారతి సంయుక్తంగా నిర్వహిస్తున్న స్పేస్ ఆన్ వీల్స్ కార్యక్రమమును బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ ఇద్దరు వైస్ ప్రిన్సిపాల్స్ డా. పి. కోదండ రామారావు , డా. ఎమ్.ఆర్.సి.హెచ్. శాస్త్రి పాల్గని కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన, ఆసక్తి కలిగించేందుకు ఈ కార్యక్రమం స్కూల్ లో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన 2024 జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మిద్దె శ్రీనివాసరావు విద్యార్థులకు శాస్త్ర, సాంకేతిక విషయాలపట్ల ఎలా అవగాహన చేసుకోవాలో తమ అమూల్యమైన సందేశంతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మొత్తం 330 మంది విద్యార్థులు మరియు ఎస్.ఇ.ఆర్.ఎమ్. హైస్కూల్ నుండి 50 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని మన దేశం ప్రయోగించిన వివిధ శాటిలైట్స్, వాటి ఉపయోగాలు పి.ఎస్.ఎల్.వి, జి.ఎస్.ఎల్.వి. మొదలగువాటి గురించి తమ అవగాహనను పెంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సాతులూరి లీనా, వైస్ ప్రిన్సిపాల్ జి.ఎమ్. సత్యబాబు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లాలో 139 మంది వీఆర్ఓల బదిలీ




**కృష్ణా, విశ్వం వాయిస్ న్యూస్:** కృష్ణాజిల్లాలో భారీగా వీఆర్ఓల బదిలీలు జరిగాయి. ఉద్యోగుల బదిలీల్లో భాగంగా మొత్తం 139 వీఆర్ఓలను బదిలీ చేస్తూ కలెక్టర్ డీకే బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో గ్రేడ్-1 వీఆర్ఓ లు 77 మంది ఉండగా గ్రేడ్-2 వీఆర్ఓ లు 62 మంది ఉన్నారు. వీరిని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ చేశారు.

### టీ20 సిరీస్.. హాట్‌స్టార్‌లో రాదు!

## ఫ్రీగా ఎలా చూడాలంటే..?

**బెంగళూరు:** బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా.. మరో మ్యాచ్‌కు సిద్ధమైంది. శుక్రవారం నుంచి కాన్పూర్ వేదికగా రెండో టెస్ట్‌లో బంగ్లాదేశ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఇప్పటికే భారత ఆటగాళ్లు కాన్పూర్ చేరుకొని ప్రాక్టీస్ మొదలుపెట్టారు. చెన్నై టెస్ట్‌లో 280 పరుగుల భారీ తేడాతో భారత్ విజయం సాధించింది. అదే జోరును రెండో టెస్ట్‌లో కొనసాగించాలని టీమిండియా భావిస్తోంది. టెస్ట్ సిరీస్ ముగిసిన వెంటనే బంగ్లాదేశ్‌తో టీమిండియా మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. అక్టోబర్ 6 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో యంగ్ ఇండియా ఈ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు సంబంధించిన భారత జట్టును ఇంకా బీసీసీఐ ప్రకటించలేదు. టెస్ట్ సిరీస్ ఆడిన ఆటగాళ్లంతా ఈ సిరీస్‌కు దూరమయ్యే అవకాశం ఉంది. న్యూజిలాండ్‌తో పాటు ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లు ఉన్న నేపథ్యంలో బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు ప్రధాన ఆటగాళ్లంతా దూరం కానున్నారు. గ్వాలియన్ వేదికగా అక్టోబర్ 6న తొలి టీ20 జరగనుండగా.. ఢిల్లీ వేదికగా అక్టోబర్ 9న రెండో టీ20, అక్టోబర్ 12న హైదరాబాద్ వేదికగా మూడో టీ20 జరగనుంది.

**ఫ్రీగా చూడాలంటే..?**

భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ రెండు టీ20 సిరీస్‌కు రిలయన్స్ సంస్థకు చెందిన జియోసినిమా, స్పోర్ట్స్ 18 అధికారిక బ్రాడ్‌కాస్టర్‌గా వ్యవహరిస్తున్నాయి. స్పోర్ట్స్ 18 సాటిలైట్ ఛానెల్‌లో ఈ సిరీస్ మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించవచ్చు. అయితే ఈ ఛానెల్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకోవాలనుకుంటే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఓటీటీ ఫ్లాట్‌ఫామ్ జియోసినిమాలో మాత్రం ఫ్రీగా ఈ సిరీస్‌ను వీక్షించవచ్చు.



# మత విద్వేషాలను సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు



**పెడన, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 15వ తేదీన పెడన బస్టాండ్ దగ్గర గల వరసిద్ధి వినాయకుని గుడి దగ్గర జెండా తోరణాలు కట్టుకునే విషయంలో రెండు వర్గాలకు మధ్య జరిగిన గొడవల నేపథ్యంలో అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఈరోజు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు సిసిఎస్ డిఎస్పి సుభాష్, బందరు డి.ఎస్.పి అబ్దుల్ సుభాన్, ఆర్డీవో వాణి ఇతర అధికారులతో కలిసి పెడన మార్కెట్ యార్డ్ నందు హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించి పలు అంశాలను గూర్చి చర్చించారు. ఈ సమావేశంలో పెడన మున్సిపల్ కమిషనర్ ఎం గోపాల్ గారు, పెడన ఎమ్మార్వో గారు ఇతర అధికారులు పాల్గొన్నారు. 15వ తారీఖున చోటు చేసుకున్న దురదృష్టకర సంఘటన నేపథ్యంలో ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా తీసుకోవలసిన చర్యలను గూర్చి శాంతి కమిటీ పెద్దలతో అధికారులు మాట్లాడగా, ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కావని పెద్దలు హామీ ఇచ్చారు. కమిటీ పెద్దలు మాట్లాడుతూ ఇరు మతాలవారు కలిసి వారి వారి మతాలకు సంబంధించి ఏ పండగలు జరిగిన ఆ పండుగ సమయాలలో మాత్రమే జెండాలు కట్టుకునేలా, పండుగ అనంతరం వాటిని తక్షణమే తొలగించేలా చర్యలు చేపడతామన్నారు. అలాగే వివాదాస్పద స్థలాలలో ఎవరూ కూడా జండాలను కట్టకుండా చూస్తామని, అలాగే మతకల్లోలాలు సృష్టించడానికి, గొడవలు చేయడానికి ప్రయత్నిస్తే అలాంటి వారిని ముందుగానే గుర్తించి, వారి ప్రయత్నాలను నిలవరించడమే కాకుండా, ఆ సమాచారం పోలీసు వారికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 15వ తారీఖున జరిగిన గొడవలకు మూల కారణమైన వారిని పిలిపించి శాంతి కమిటీ పెద్దల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి మరల ఇలాంటి గొడవలకు పాల్పడకుండా ఉండాలని తెలియజేశారు. ఒకవేళ ఇలాంటి గొడవలు మరల పునరావృతం అయితే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవడం లో పోలీస్ వారికి పూర్తి సహకారం అందిస్తామని ఇరు మతాల పెద్దలు అధికారుల సమక్షంలో తెలియజేయడం జరిగింది.

## పంత్ సిక్స్ కొడితే.. ఆ స్టాండ్ ఉంటుందా? కాన్పూర్ స్టేడియంపై ఆందోళన



**బెంగళూరు:** బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా.. ఆఖరి పోరుకు సిద్ధమైంది. శుక్రవారం నుంచి కాన్పూర్ వేదికగా ప్రారంభం కానున్న రెండో టెస్ట్‌లో పర్యాటక బంగ్లాదేశ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. చెన్నై వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో 280 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన టీమిండియా.. రెండో టెస్ట్‌లోనూ విజయం సాధించాలని భావిస్తోంది. అయితే కాన్పూర్ మైదానం బలహీనంగా ఉందనే వార్తలు అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ స్టేడియంలోని ఒక స్టాండ్ బలహీనంగా ఉన్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఇందుకు సంబంధించి ఉత్తరప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ ఓ నివేదిక కూడా ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. పూర్తి సామర్థ్యం మేరకు అభిమానులు నిండితే.. ఆ స్టాండ్ కూలిపోయే ప్రమాదముందని జాతీయ మీడియా తెలిపింది. దాంతో యూపీ క్రికెట్ అసోసియేషన్ ఆ స్టాండ్‌లో సగం టికెట్లు మాత్రమే విక్రయిస్తుందని పేర్కొంది.' కాన్పూర్ స్టేడియంలోని బాల్కానీ సీ స్టాండ్‌పై పీడబ్ల్యూడీ కొన్ని సమస్యలు లేవనెత్తింది. వాటితో మేం అంగీకరించడం లేదు. అందులో సగాని కంటే ఎక్కువ టికెట్లు విక్రయించడం లేదు. ఈ స్టాండ్ కెపాసిటీ 4800. కేవలం 1700 టికెట్లు మాత్రమే అమ్మాలని నిర్ణయించుకున్నాం. మరమ్మతుల పనులు జరుగుతున్నాయి.' అని యూపీ క్రికెట్ అసోసియేషన్ సీఈవో అంకిత్ ఛటర్జీ మీడియాకు తెలిపారు. బాల్కనీ సీ పరిస్థితి దారుణంగా ఉందని, మ్యాచ్ జరిగే సమయంలో ఆ స్టాండ్ మూసివేయాలని ఇంజనీర్ల బృందం యూపీ క్రికెట్ అసోసియేషన్‌కు సూచించినట్లు తెలుస్తోంది. రిషభ్ పంత్‌తో పాటు ఇతర భారత బ్యాటర్లు ఆ వైపు సిక్స్ కొడితే.. ఆ ఆనందంలో అభిమానులు ఎగిరి గంతేస్తే స్టాండ్ కుప్పకూలుతుందని ఓ ఇంజనీర్ చెప్పినట్లు కూడా ఆ కథనంలో రాసుకొచ్చారు. మరోవైపు ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. ఆట తొలి మూడు రోజుల పాటు వర్షం అంతరాయం కలిగిస్తోందని అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది.

### చెన్నై సూపర్ కింగ్స్‌లోకి

## అశ్విన్, మహమ్మద్ షమీ..!



**చెన్నై:** మెగా వేలం నేపథ్యంలో ఫ్రాంచైజీలు తమ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ రూల్స్‌ను బీసీసీఐ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. బుధవారం బెంగళూరు వేదికగా బీసీసీఐ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. మొత్తం ఐదుగురు ఆటగాళ్ల రిటెన్షన్‌కు అనుమతివ్వాలని, రైట్ టు మ్యాచ్ కార్డ్స్(ఆర్‌టీఎమ్) అవసరం లేదని బీసీసీఐ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు అయితే ఐపీఎల్ 2025 రిటెన్షన్ పాలసీపై అధికారిక ప్రకటన రాలేదు. మరోవైపు ఫ్రాంచైజీలు మాత్రం మెగా వేలంలో అనుసరించాల్సిన వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఇప్పటికే రిటైన్ చేసుకునే ఆటగాళ్లను జాబితాను సిద్ధం చేసుకున్న ఐపీఎల్ టీమ్స్.. వేలంలో టార్గెట్ చేయాల్సి ఆటగాళ్ల జాబితాను తయారు చేస్తున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ సైతం వేలంలో కొనుగోలు చేయాల్సిన ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ జట్టు రవిచంద్రన్ అశ్విన్‌తో పాటు మహమ్మద్ షమీలపై కన్నేసినట్లు సమాచారం. 2015 వరకు చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహించిన అశ్విన్‌ను మళ్లీ జట్టులోకి తీసుకురావాలనుకుంటోంది. చెన్నై చెపాక్ మైదానంలో అతనికి మెరుగైన రికార్డ్ ఉండటంతో పాటు బ్యాటింగ్ కూడా మెరుగవ్వడంతో అశ్విన్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అశ్విన్ రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఉన్నాడు. అతన్ని ఆ జట్టు వేలంలోకి వదిలేస్తే కొనుగోలు చేయాలని సీఎస్‌కే భావిస్తోంది. తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో కూడా అశ్విన్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. బౌలర్‌గా టాపార్డర్ బ్యాటర్‌గా తన జట్టు ఛాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. అశ్విన్‌ను తీసుకునే విషయంపై సీఎస్‌కే సీఈవోకాశీ విశ్వనాథ్ స్పందించాడు. అతను చేరితో చెన్నై జట్టు మరింత బలోపేతం అవుతుందని చెప్పాడు. 'అశ్విన్ టీమిండియాతో పాటు తమిళనాడుకు చెందిన గొప్ప క్రికెటర్.

# అతను చెబితే రిటైర్మెంట్ వెనక్కి తీసుకుంటా: బెన్ స్టోక్స్

**బెంగళూరు:** ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ రిటైర్మెంట్ విషయంలో మరోసారి యూటర్న్ తీసుకోనున్నట్లు తెలిపాడు. 33 ఏళ్ల స్టోక్స్ 2022లో వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. అయితే గతేడాది జరిగిన వన్డే వరల్డ్ కప్ ముంగిట అతను తిరిగి రీఎంట్రీ ఇచ్చాడు. 2019 మెగాటోర్నీలో తరహాలో 2023లోనూ మ్యాజిక్ చేయాలనుకున్నాడు. 2019 వన్డే వరల్డ్ కప్‌ను ఇంగ్లండ్ గెలవడంలో స్టోక్స్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇంగ్లిష్ జట్టు తొలిసారి కప్‌ను సాధించడంలో ఈ ఆల్‌రౌండర్‌దే ప్రధానపాత్ర. కానీ 2023 వరల్డ్ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్ సెమీస్‌కు కూడా చేరుకోలేకపోయింది. అఫ్గానిస్థాన్, శ్రీలంక చేతిలో కూడా ఓటమిపాలైంది. మరోవైపు బెన్ స్టోక్స్ ప్రదర్శన ఫర్వాలేదనపించింది. నెదర్లాండ్స్‌పై సెంచరీ (108), ఆస్ట్రేలియాపై 64, పాకిస్థాన్‌పై 84 పరుగులు సాధించాడు. అయితే కేవలం బ్యాటర్‌గా మెగాటోర్నీలోకి అడుగుపెట్టిన స్టోక్స్ అన్ని మ్యాచ్‌లు ఆడలేదు. అయితే వన్డే వరల్డ్ కప్ ముగిసిన తర్వాత ఈ ఫార్మాట్ గురించి బెన్ స్టోక్స్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న వన్డే సిరీస్‌కు కూడా స్టోక్స్ ఎంపిక కాకపోవడం గురించి ఈసీబీ ఎలాంటి వివరణ ఇవ్వకపోవడంతో.. బెన్ స్టోక్స్ తిరిగి రిటైర్మెంట్ తీసుకున్నాడని భావించారంతా. కానీ అతను తిరిగి వన్డే ఫార్మాట్ ఆడాలని చూస్తున్నాడు. అయితే ఇంగ్లండ్ కోచ్ బ్రెండన్



మెక్‌కల్లమ్ తనని సంప్రదిస్తే తిరిగి వన్డే జట్టులోకి వస్తానని పేర్కొన్నాడు. గతంలో టెస్టులకు మాత్రమే కోచ్‌గా ఉన్న మెక్‌కల్లమ్ ఇటీవల అన్ని ఫార్మాట్లకు ఇంగ్లండ్ కోచ్‌గా బాధ్యతలు అందుకున్న విషయం తెలిసిందే. కోచ్ మెక్‌కల్లమ్- టెస్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ మంచి సన్నిహితులు.

# తాజాగా కృతి హై గ్లామర్ ట్రీట్



గ్లామరస్ బ్యూటీ కృతి శెట్టి తన మొదటి సినిమాతోనే టాలీవుడ్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. ఉప్పెన సినిమా ద్వారా యూత్‌లో ఫేవరెట్ హీరోయిన్‌గా మారిన కృతి, ఆ తర్వాత వరుసగా మంచి అవకాశాలు అందుకుంది. కానీ, ఆ సినిమాల ఫలితాలు అనుకున్నంత స్థాయిలో లేకపోవడంతో కెరీర్‌లో కొంత తగ్గుదల కనిపించింది. ఉప్పెన తర్వాత నాని తో చేసిన శ్యామ్ సింగరాయ్, నాగ చైతన్య తో చేసిన బంగార్రాజు సినిమాలు సక్సెస్ సాధించినా, ఆ తర్వాత వచ్చిన మాచర్ల నియోజకవర్గం, వారియర్, కస్టడీ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. అయితే, సినిమాల పరంగా వచ్చిన ఈ కష్టాలను పక్కన పెడితే, కృతి శెట్టి సోషల్ మీడియాలో మాత్రం పూర్తిగా తన క్రేజ్‌ను నిలబెట్టుకుంది. ఇటీవల తన గ్లామర్ ఫోటోషూట్స్‌తో ప్రేక్షకులను, అభిమానులను ఆకట్టుకుంటూ వస్తోంది. పలు స్టైలిష్ ఔట్‌ఫిట్స్‌లో కృతి తన గ్లామర్‌ను నూతన పంథాలో చూపిస్తూ ఫ్యాషన్ లవర్స్‌ని, యూత్‌ని ఎంతగానో ఆకర్షిస్తోంది. తాజాగా కృతి, పింక్ కలర్ చీరలో కనువిందు చేస్తూ, ఫ్యాన్స్ హృదయాలను దోచుకుంటోంది. ఆమె బాడీ లాంగ్వేజ్, సున్నితమైన నడుము, చిరునవ్వుతో ఫోటోలో మరింత గ్లామర్‌ను మెరిసేలా చేస్తోంది. సోషల్ మీడియాలో ఆమె షేర్ చేస్తున్న ప్రతి ఫోటో వైరల్ అవుతూ, అభిమానుల నుంచి మంచి స్పందనను రాబడుతోంది. కృతి పిక్స్‌కు నెటిజన్లు "బేబమ్మ అదుర్స్", "సూపర్ గ్లామర్" అంటూ కామెంట్లతో ప్రేమను చాటుతున్నారు. ఇప్పటికే తమిళ, మలయాళ చిత్రాల్లో పలు ప్రాజెక్ట్స్‌లో బిజీగా ఉన్న కృతి, తెలుగు సినిమాల్లో తిరిగి అవకాశాలను అందుకు నేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మరి రాబోయే రోజుల్లో అమ్మడికి ఎలాంటి అవకాశాలు అందుతాయో చూడాలి.

సినీ వాయిస్ CINEMA

# ఆ హీరోయిన్ల రూట్ ఫాలో అవుతున్న మీనాక్షి చౌదరి..



స్టార్ హీరోలు సంవత్సరానికి ఒక్క సినిమా చేయడం కష్టంగా ఉంటే కొందరు హీరోయిన్లు మాత్రం సీజన్ కి రెండు సినిమాలు చొప్పున చేస్తూ ప్రేక్షకులను బాగా ఎంటర్టైన్ చేస్తున్నారు. శృతిహాసన్ లాంటి హీరోయిన్లు పండగ సీజన్ వచ్చిందంటే రెండు మూడు సినిమాలతో థియేటర్లలో సందడి చేస్తున్నారు. ఇప్పుడు ఈ హీరోయిన్ల రూట్ లోనే మీనాక్షి చౌదరి కూడా ఒకే సీజన్లో.. ప్రేక్షకులను వరుస సినిమాలతో పలకరించడానికి సిద్ధపడుతుంది. సినీ ఇండస్ట్రీలో పండగ సీజన్ వచ్చింది అంటే కచ్చితంగా స్టార్ హీరోలో సినిమాలు పడాల్సిందే. లేకపోతే పండగ మజా ఉండనట్టే అంటారు సినీ లవర్స్. మరి సంక్రాంతి కైతే బాలకృష్ణ, మెగాస్టార్ చిత్రాలు విడుదల కావాల్సిందే. తాజాగా ఈ జాబితాలోకి నాగార్జున, వెంకటేష్ కూడా చేరిపోయారు. చాలా సందర్భాలలో ఈ సినిమాలలో హీరోయిన్లు ఒకరే ఉంటారు. తాజాగా విడుదలైన మెగాస్టార్ వాల్తేరు వీరయ్య, నందమూరి బాలకృష్ణ వీరసింహారెడ్డిలో శృతిహాసన్ హీరోయిన్గా నటించి మాంచి క్రెడిట్ దక్కించుకుంది. ఇంతకుముందు సంక్రాంతికి కూడా ఈ ఇద్దరూ ఒకేసారి చిత్రాలు విడుదల చేస్తే సిమ్రాన్ ఈ రెండు సినిమాలలో హీరోయిన్గా చేసి పిచ్చ పాపులర్ అయింది.ప్రస్తుతం మీనాక్షి చౌదరి కూడా ఇదే రూట్ ఫాలో కాబోతోంది. ఈనెల ఫిబ్రవరిలో రవి తేజ ఈగల్, సైరన్ సినిమాలతో ప్రేక్షకులను పలకరించిన అనుపమ ఆ నెక్స్ట్ మంత్ సిద్దు జొన్నలగడ్డ టిల్లు స్క్వేర్ చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. సౌత్ లో పెద్దగా సినిమాలు లేకపోవడంతో మెల్లిగా నార్త్ లో సెటిల్ అవుతున్న తమన్నా కూడా ఇదే మాదిరిగా డబల్ ధమాకా అందుకుంది. ఆమె నటించిన వేద, స్త్రీ 2 చిత్రాల తర్వాత టాలీవుడ్ లో ఆమెకు క్రేజ్ బాగా పెరిగింది. ఇక మీనాక్షి కూడా సంక్రాంతికి వరుస సినిమాలతో సందడి చేయడానికి సిద్ధపడుతుంది. మెగాస్టార్ విశ్వంభర తో పాటు వెంకీ అనిల్ రావిపూడి కాంబోలో తెరకెక్కుతున్న చిత్రంలో కూడా మీనాక్షి చౌదరి హీరోయిన్గా నటిస్తుంది.

# బాలయ్య లెక్క పెరిగింది



నందమూరి నటసింహం బాలకృష్ణ కెరియర్ లో ఈ మధ్యకాలంలో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ అంటే 'అఖండ' అని ఫ్యాన్స్ వెంటనే చెబుతారు. ఈ సినిమాలో బాలకృష్ణ చేసిన డ్యూయల్ రోల్ ఫార్ములా నెవ్వర్ బిఫోర్ అనేలా క్లిక్కయ్యింది. ఇక అందులో అఘోర పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే. బోయపాటి మేకింగ్ విధానం బాలయ్య యాక్షన్ డోస్ పర్ఫెక్ట్ గా సెత్తవ్వడంతో వారి కెరీర్ లోనే అత్యధిక కలెక్షన్స్ అందుకున్న చిత్రంగా 'అఖండ' నిలిచింది. దీని తర్వాత బాలకృష్ణ 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి' చిత్రాలతో రెండు హిట్స్ అందుకున్నారు. ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో మాస్ యాక్షన్ జోనర్ లోనే బాలయ్య మూవీ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. ఇదిలా ఉంటే బాలకృష్ణ త్వరలో బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ 2' మూవీ మొదలు పెట్టబోతున్నారు. ఈ సినిమా ప్రీప్రొడక్షన్ స్టేజ్ లో ఉంది. 150 కోట్ల బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా 'అఖండ 2' చిత్రాన్ని బోయపాటి తెరకెక్కించనున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమా కోసం బాలకృష్ణ ఏకంగా 30 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. 'భగవంత్ కేసరి' సినిమాకి 18 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్న బాలయ్య 'NBK109' కోసం 20 కోట్ల వరకు అందుకుంటున్నారంట. అయితే 'అఖండ 2' మూవీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కావడంతో పాటు ఎక్కువ రోజులు కాల్ షీట్స్ కేటాయించాల్సి ఉంటుందని టాక్. ఈ నేపథ్యం 30 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకోబోతున్నారు అని టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం టాలీవుడ్ లో అత్యధిక రెమ్యునరేషన్ అందుకుంటున్న స్టార్స్ లో బాలకృష్ణ టాప్ 10లోకి వచ్చాడు. ఇది వరకు 25 కోట్ల రెమ్యునరేషన్ తో బాలయ్య కంటే ముందు వరుసలో నాని, రవితేజ ఉండేవారు. అయితే రవితేజ వరుస ఫ్లాప్ ల కారణంగా రెమ్యునరేషన్ తగ్గినట్లు టాక్ వినిపిస్తోంది.

## మధురపూడి నల్లకాలువ ఆక్రమణలు తొలగించాలి

### కలెక్టర్ ప్రశాంతి



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** అధిక వర్షాలు వల్ల మధురపూడి విమానాశ్రయం నుంచి వచ్చే నీరువల్ల చుట్టుపక్కల ఉన్న పంట పొలాలు తీవ్ర ముంపుకు గురవుతున్నాయని అందుకు అనుగుణంగా నల్లకాలువ ఆక్రమణల తొలగింపు చర్యలు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టరు పి ప్రశాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం మధురపూడి విమానాశ్రయం పరిసర గ్రామాలు మధురపూడి,ఉండేశ్వరపురం, బూరుగుపూడి తదితర గ్రామాలలో విమానాశ్రయ, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి ప్రశాంతి పర్యటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు జిల్లా పర్యటన సందర్భంలో మధుర పూడి విమానాశ్రయాన్ని సంద ర్శించి అధికారులు, ప్రజా ప్రతినిధులతో స్థానిక సమస్యలపై సమావేశం నిర్వహించారన్నారు. విమానాశ్రయం రన్వే లో వర్షాలు కురిసే సమయంలో వర్షం నీరు విమా నాశ్రయానికి చెందిన 16 ఎకరాల చెరువుకు చేరే కాలువ మార్గంలో ఆక్రమణకు గురి అయ్యిందని, కొన్నీ చోట్ల మరింత ఇరుకుగా ఉండడం పరిశీలించడం జరిగిందన్నారు. ెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆక్రమణలు తొల గింపుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రీ సర్వే చేపట్టి తక్షణం నివేదిక అందచేయాలన్నారు. జాతీయ రహదారి విస్తరణకు చెందిన రోడ్డు మ్యాప్ ను అధికారులతో కలిసి తిలకించారు. అనంతరం ఆయా రూట్ మార్గంలో వాస్తవ పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్డీవో కెఎల్ శివజ్యోతి, ఎయిర్ పోర్ట్ అధికారి ఎస్. జ్ఞానేశ్వర రావు,కోరుకొండ తహసిల్దార్ వి.సుస్వాగతం, ఇరిగేషన్ డిఈ కె ఆనందబాబు, రెవెన్యు, విమానాశ్రయఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోడసకుర్రు గ్రామం లో పొలం పిలుస్తుంది

### ప్రభుత్వ పథకాలు రైతులు వినియోగించుకోవాలి సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం బోడ సకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో రైతు సేవా కేంద్రం వద్ద గ్రామసర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం పై మీటింగ్ నిర్వహించడం జరిగిం ది.ఈ సమావేశంలో రైతులకు అందించే సేవలు గురించి, రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే వివిధ పథకాల గురించి, రైతు లందరికీ వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సత్యనారాయణ, పశువైద్యాధికారి నారాయణ రావు, వ్యవసాయ విస్తరణ అధికారి మోహన్, విలేజి అగ్రికల్చర్ అసి స్టెంట్ బాల కృష్ణ, ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న అవకాశంలో ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముత్యాల బాబి, ఎలకతూరి గోపాలం, అయి నమెల్లి సూర్య నారాయణ, దొమ్మేటి రాజు, జల్లి వెంకటేశ్వరరావు, పం చాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంత్యోదయ సిద్ధాంతాన్ని అందించే లక్ష్యంతో పండిట్ దినదయాళ కృషి మరువలేనిది

### - సమాజంలోని ఆఖరి మనిషి భవిష్యత్తు కోసం కృషి : పన్నాల లక్ష్మీసంతోషి



**ధవళేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ధవళేశ్వరంలోని స్థానిక లక్ష్మీ నరసింహస్వామి శక్తి కేంద్రంలో బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ సాజిద్ ఆధ్వర్యంలో పండిట్ దినదయాళ ఉపాధ్యాయ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నాల లక్ష్మీ సంతోషి, మరియు బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కందుకూరి మనోజ్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ సంతోషి మాట్లాడుతూ పండిట్ దిన దయాళ ఉపాధ్యాయ జీవిత సేవలను స్మరించు కుంటూ, ఆయన ఆలో చనలను, ఆశయాలను ప్రజలకు పరిచయం చేసే వివిధ కార్యక్రమాలు నిర్వహిం చబడతాయి. అంత్యోదయ సిద్ధాం తాన్ని ప్రజలకు అందించే లక్ష్యంతో పండిట్ దినదయాళ ఉపాధ్యాయ చేసిన కృషిని స్మరించుకుంటూ, వారి ఆశయాలను నేటి యువతరానికి చేరువ చేసే దిశగా చర్చా కార్యక్రమాలు ఉంటాయి అని తెలిపారు. బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కందుకూరి మనోజ్ బాబు మాట్లాడుతూ పండిట్ దినదయాళ ఉపాధ్యాయ గారు భారతదేశంలో రాజకీయ, సామాజిక రంగాలలో అనుస రణీయమైన వ్యక్తి. అంతర్గత మానవతా సిద్ధాంతం (ఇంటిగ్రల్ హ్యూమనిజం) ద్వారా ఆయన వ్యక్తిగత ప్రగతితో పాటు సామాజిక సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకున్నారు.

అంత్యో దయ అనే సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టి, సమాజంలోని ఆఖరి మనిషి భవిష్యత్తు కోసం కృషి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాజమండ్రి రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి కుబేర్ రావు,మైనారిటీ మోర్చా మండల అధ్యక్షులు షేక్ సత్తర్ సాహెబ్, కె.జగన్నాథ్ రావు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చెయ్యాలి

### - ఆదివాసి జేఏసీ డిమాండ్



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పర్యాటక ప్రాంతాలలో ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.తెల్లం శేఖర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతమైన ఏజెన్సీ ప్రాంతాల్లో ఏపీ టూరిజం డెవలప్మెంట్లో భాగంగా పర్యాటక ప్రదేశాలలో ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాకపోవటంతో మైదాన ప్రాంతాల నుండి వచ్చిన పర్యాటకులు పర్యటించిన ప్రాంతాల గురించి వివరించడానికి గైడ్ లేక పోవటంతో అలాగే పూర్తి అవగాహన లేక పోవటంతో మైదాన ప్రాంతాల నుండి వచ్చిన పర్యాటకులు అనుకోకుండా తరచూ జల పాతాలు వద్ద మృత్యువాత పడుతున్నారు. ఉదాహరణకు మొన్న మెడికల్ కాలేజీ విద్యార్థులు మృత్యువాత పడిన జల తరంగిణి జల పాతం వద్ద అటవీశాఖ అధికారులే టోకెన్ తీసుకుంటే కానీ జల పాతం వద్దకు అనుమతించరు. ప్రభుత్వ అధికారులే నిర్వహిస్తున్న జల తరంగిణి జల పాతం వద్ద గైడ్ లేక పోవటం వలనే ఈ సంఘటన జరిగింది.కావున ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి పర్యాటక ప్రదేశాలలో గైడ్లను నియమించాలని,హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యాటక ప్రదేశాలలో అత్యధిక ప్లాస్టిక్ వాడకం నిషేధం అమలు చేయాలని సంబంధిత అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.

## రామ దుర్గా యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన



**సీతానగరంవిశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం పంచాయతీ లంకూరు గ్రామం దక్షిణంవైపు ఉన్న రామాలయం నందు జరిగిన గంగాలమ్మ తెప్పోత్సవం ముగిసిన నేపథ్యంలో శ్రీ రామ దుర్గా వడ్డీల యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ అన్న సమా రాధనకు సుమారు మూడువేల మంది భక్తులు హాజరైనట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో ముళ్ల సుబ్బారావు,పెంటా వెంకటేష్,గుల్లి దుర్గాప్రసాద్,ముళ్ల చిన్న పరమయ్య, పెంటా రాము(మేస్త్రి రాము),మందనపూరి సోమరాజు,గుల్లి సుబ్బయ్య, దేరా మణికంఠ,ముళ్ల మునేశ్వరావు,లంకా శ్రీను,శ్రీ రామ దుర్గా వడ్డీల యువజన సంఘం కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గంగాలమ్మ తల్లి అమ్మవారి తీర్థప్రసాదాలను సేకరించారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmanagaruveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com